304033

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 8-5-1972 Regd. H. No 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచి 37 6 పుటలు వెల 16 పైసలు కంపైలు మ్యూటే 2 పైసలు మొత్తం 18 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం
(ఆదివారపు సంచికతో సహా)

	ఏజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	64-50	73-00
అర్ధ సంవత్సరం	32-25	36-50
3 నెలల చందా	16-50	18-25
నెల చందా	5-50	6-25

సాధన అమృతా
ఆదర్శమైన & సువాసనగల
ఆయుర్వేదిక్
హేర్ ఆయిల్
సాధన ఔషధాలయ - ధారా
17/A, బ్రాడ్వే, మద్రాసు-1.

మే 1 కి పూర్వం జరిగిన భూములఅన్యాక్రాంతాలనురద్దుచేసేయోచన

మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. ప్రకటన

కమతాల గరిష్ట పరిమితి తగ్గింపు చట్టం త్వరగా చేయడానికి సన్నాహాలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాద్, మే 7:

రాష్ట్రంలో వ్యవసాయ కమతాల గరిష్ట పరిమితి తగ్గింపునకు సంబంధించిన సమగ్రమైన చట్టం జరిగినప్పుడు, మే 1 వ తేదీకిముందు, అనగా భూముల అన్యాక్రాంతాల నిషేధం ఆర్డినెన్స్ అమలులోకి రాకముందు జరిగిన భూముల బదలాయింపులను రద్దు చేసే విషయం కూడా ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ పత్రికా విలేకరులకు వెల్లడించారు.

నేడు సచివాలయంలో రెండు గంటల పాటు జరిగిన మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ భూ గరిష్ఠ పరిమితి ఎంత వుండాలన్న విషయం మంత్రివర్గం ఇంకా పరిశీలించలేదని అన్నారు.

భూముల అన్యాక్రాంతాన్ని నిషేధిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్, భూగరిష్ఠ పరిమితిని తగ్గించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని దెబ్బతీసేందుకు ఇదలాయింపులు జరుపకుండా నిరోధించేందుకు ముందు తీసుకున్న చర్యఅని ఆయన చెప్పారు. మే 1 మంది భూముల అన్యాక్రాంతం వ్యవహారాలను నిలుపు చేసేందుకు ప్రతి సబ్ డివిజన్లో కార్యాలయానికి గెజెటెడ్ ఆఫీసర్లను పంపవలసిందిగా జిల్లా కలెక్టర్లందరికి శ్రీకాకుళం నుంచి వైర్‌లెస్ ద్వారా తమ ఆదేశాలు యిచ్చామని ఆయన అన్నారు.

ఆర్డినెన్సును నిరుపయోగం కాకుండుకు పాత తేదీలు వేసి భూముల బదలాయింపు రిజిస్ట్రేషన్లు జరిపిస్తూన్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, దీనిని నిరోధించేందుకు సాధ్యమైన చర్యలన్ని తాము తీసుకున్నామని అన్నారు. ఇప్పుడు ఏ సబ్ రిజిస్ట్రారు అయినా పాత తేదీతో రిజిస్ట్రేషన్లకు అనుమతించడం అసాధ్యమని ఆయన అన్నారు.

ఈ ఆర్డినెన్సు తర్వాత సమగ్రమైన భూసంస్కరణల శాసనం తీసుకు రావలసి వున్నదని ఆయన అన్నారు. వచ్చే శాసన సభ సమావేశంలో దీనిని ప్రవేశ పెడతారా అని ప్రశ్నించగా, శీఘ్రగతిని దీనిని రూపొందించడానికి తాము కృషి చేస్తున్నామని సాధ్యమయినంత త్వరలో ఇది జరుగగలదని అన్నారు.

శాసన సభ వచ్చే సమావేశం జూన్‌మూడవ వారంలో ప్రారంభమై, జూలై నెలాఖరులోగా గాని, ఆగస్టు మొదటి వారంలోగాని ముగుస్తుందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రాంతంలో అయిదు రోజుల పర్యటనానంతరం నేడిక్కడకు తిరిగి వచ్చిన శ్రీ నరసింహారావు మే 11, 12 తేదీలలో జరుగనున్న ముఖ్యమంత్రుల సభలో పాల్గొనేందుకు మే 10న ఢిల్లీ వెడుతున్నారు.

వ్యవసాయ కమతాలపై పరిమితి కేంద్ర భూసంస్కరణల సంఘం సూచించినట్టు కుటుంబానికి 10—18 ఎకరాల మధ్య వుంటుందా? అని ప్రశ్నించగా, అది ఇంకా పరిశీలించవలసి ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు. నిర్ణయంతీసుకునే ముందు తాను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో చర్చించగలనన్నారు.

సర్వీసుల ప్రాంతీయీకరణ

సర్వీసుల ప్రాంతీయీకరణపై కొన్ని ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం ముందు వుంచాలని ఈ విషయమై కేంద్ర వాటాకులతో చర్చించాలని మంత్రివర్గం నేడు నిర్ణయించిందని ఆయన అన్నారు. ఎన్నికలు రావటంవంటి కారణాలద్వారా ఈ సమస్యలో జాప్యం జరుగు తున్నదని, కాని ఈ విషయమై సత్వర నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం వలెనే కేంద్ర ప్రభుత్వం ఆతురత చెందు తున్నదని ఆయన అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ

రాష్ట్రంలో పంచాయతీరాజ్య వ్యవస్థ రద్దు చేస్తారని వచ్చిన వదంతులను గురించి ఆయనను ప్రశ్నించగా, దీని రద్దు విషయం తాము ఎన్నడూ ఆలోచించ లేదన్నారు. నూతనమైన పాత్ర నిర్వహించేందుకు వీలుగా ఈ వ్యవస్థలో మార్పులు అవసరమా అన్న విషయం పరిశీలించ వలసి వున్నదని ప్రస్తుత వ్యవస్థకంటే ప్రజల ఆశలు,కోర్కెలకు అనుగుణ్యమైన నూతన వ్యవస్థను రూపొందించడానికి మనం ప్రయత్నించవలసి వున్నదని ఆయన అన్నారు. ఈ మార్పులు ఇప్పుడే తేవాలా? లేక పంచాయతీరాజ్య సంస్థల ప్రస్తుత కాలపరిమితి పూర్తి అయిన తర్వాత తేవాలా?అన్నవిషయం త్వరలో నిర్ణయించడం జరుగు తుందని ఆయన చెప్పారు.

భూ సంస్కరణలపై ప్రభుత్వ చర్యపు

మగత 8 వ కాలంలో

కేరళ భూ సంస్కరణ చట్టం విషయమై ధార్నా: గోపాలన్ ప్రకటన

కొచ్చిన్, మే 7: రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో కేరళ భూ సంస్కరణలచట్టాన్ని చేర్చుటానికై ఒక వారంలోగా కేంద్రం చర్యలు ప్రారంభించక పోతే తాము పార్లమెంటు భవనంలో నిరవధిక ధార్నాను ప్రారంభించగలమని లోక్‌సభలో మార్క్సిస్టు వర్గం నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న ప్రకటించారు.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి యిప్పుడు కట్టుబడి వుండటం లేదని విలేకరుల సమావేశంలో శ్రీ గోపాలన్ అన్నారు.

శుక్రవారంనాడు తాము ప్రధానిని,లోక్‌సభ సభ్యులను కలుసుకోనగలమని ఆయనఅన్నారు. పార్టీకి చెందిన ఎక్కువమంది ఎం. పి. ల సంతకాలు సేకరించి ఒక వినతిపత్రాన్ని కేంద్రానికి సమర్పించగలమని కూడా ఆయన అన్నారు.

—:o:—

ఎం. పి. సచివాలయం లో పెంబ్లీ ప్రాంగణాల్లో ధూమపానం నిషేధం

న్యూఢిల్లీ, మే 7: ఉత్తరప్రదేశ్ విధాన సభ సచివాలయం ప్రాంగణంలో పొగత్రాగటాన్ని ప్రభుత్వం నిషేధించింది.

మే 1వ తేదీన జరిగిన అగ్నిప్రమాదం దృష్ట్యా ప్రభుత్వం యీ చర్య తీసుకున్నట్లు పత్రికా విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం యీ విషయం తెలిపింది.

—:o:—

చండీఘర్, మే 7: అఖిలభారత కాంగ్రెస్ సంఘంవారు 1885 నుంచి ఏ. ఐ. సి. సి. లోను, కార్యవర్గ సమావేశాలలోను, మహాసభలలోను ఆమోదించిన తీర్మానాలను 12 వాల్యూమ్‌లలో ప్రచురించగలరని కార్యదర్శి డాక్టర్ ఎస్.డి. శర్మ ప్రకటించారు.

భూ సంస్కరణలపై విస్తృత స్థాయిలో కాంగ్రెసు సమావేశం

ఈనెల 12, 13 తేదీలలో ఏర్పాటు

లూడియానా, మే 7: భూమి పరిమితి కార్యక్రమం అమలు, యీ సందర్భంలో తలయెత్తే సమస్యల పరిష్కారం విషయమై కాంగ్రెసు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, వర్కింగ్ కమిటీ సభ్యులు, ఏ. ఐ. సి. సి. సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షులు అత్యవసర సమావేశం యీ నెల 12, 13 తేదీలలో ఢిల్లీలో ఏర్పాటు చేయబడినట్లు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.ఆస్టిన్ నిన్న ప్రకటించారు.

జూన్ 1, 2 తేదీలలో ఢిల్లీలో ఏ. ఐ. సి. సి. సమావేశం జరుగు తుంది. సమావేశం, బహిరంగ సభలు కూడా అత్యంత కీలకమైనదని ఆయన అన్నారు.

కాంగ్రెసు పార్టీలో భూ సంస్కరణ విషయంలో పూర్తి ఏకాభిప్రాయం వున్నదనీ, ఏటి అమలు విషయంలో యిప్పుడు ముఖ్యమంత్రులు పాటి పడుతున్నారనీ ఆయన అన్నారు. భూ సంస్కరణల కార్యక్రమం పై దెబ్బ తీయాలని ఎవరైనా ముఖ్యమంత్రిగాని రాష్ట్ర ప్రభుత్వంగాని ప్రయత్నం చేస్తే సహించడం జరగదని కూడా శ్రీ ఆస్టిన్ స్పష్టం చేశారు.

ఏట్టణ ఆస్తులపై పరిమితిని గురించి ఆయన మాట్లాడుతూ ఇది రాష్ట్రం పరిస్థితులను బట్టి మారుతుంటుందనీ,వీల్లైనంత తక్కువగా వుండాలని సూత్రప్రాయంగా అంగీకరించటం జరిగిందని ఆయన అన్నారు.

ఉన్నతాధికార సంఘాన్ని నియమించటం కేవలం సమన్వయ కార్యక్రమం అమలుకు మాత్రమేనని కూడా శ్రీ ఆస్టిన్ స్పష్టం చేశారు.

రాష్ట్రపతి అల్లుని కాలధర్మం

మద్రాసు, మే 7: శ్రీ వి. గోపాలకృష్ణ, (రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అల్లుడు నేటి) ఉదయం జనరల్ ఆసుపత్రిలో కాలధర్మం చెందారు. ఆయనవయస్సు 48.

మెదడులో రక్తనాళాలు చిట్లిన వ్యాధితో. ఆయన కొన్నిరోజులుగాచికిత్స పొందుతున్నారు నేటి ఉదయం ఆయన పరిస్థితి విషమించి 10 గంటలకు కాలధర్మం చెందారు.

ఒంగోలులోని ఇండియన్ లీఫ్ టుబాకో కంపెనీలో లేబరు ఆఫీసరుగా ఆయన పని చేస్తున్నారు.

రాష్ట్రపతి ఆదివారం సాయంకాలానికి ఇక్కడికి రాగలరని గిండీలోని రాజభవన్ వర్గాల ద్వారా తెలుస్తున్నప్పటి.

రాష్ట్రపతి 5 వ తేదీవరకు అల్లుని చికిత్సకోసం మద్రాసులో వుండి, ఆ రోజు ఢిల్లీ వెళ్లారు.

ఒంగోలులో చికిత్స పొందుతున్న శ్రీగోపాలకృష్ణను ఏప్రిల్ 25 న మద్రాసుకు తీసుకు వచ్చి జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. శ్రీగోపాలకృష్ణ అంతిమ ఘడియల సమయంలో భార్య పిల్లలు దగ్గరే వున్నారు. ఆయన బవుతికకాయాన్ని త్యాగరాయనగర్‌లోని శ్రీగోపాల్ స్వంత భవనానికి తరలించారు.

పిక్నిక్ లో మే 5 న ప్రధాన మంత్రి శ్రీమతి గాంధిని కలుసుకున్నారు.



రైతు కుటుంబానికి నెలసరి రాబడి రు 1500 వచ్చే గరిష్ఠ కమతాల నిర్ణయం

— జనసంఘ్ కొత్త సూచన

భగల్పూర్, మే 7:

వ్యవసాయ భూములకు గరిష్ట పరిమితి నిర్ణయానికి జనసంఘ్ కొత్త ప్రతిపదికల నేడు సూచించింది.

ప్రతి రాష్ట్రంలోను, అయిదుగురు (భార్యా భర్త ముగ్గురు పైనన్ పిల్లలు) గల కుటుంబానికి నెలకు రు 1500 రాబడి పుంటేటట్లు కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలని జనసంఘ్ కోరుతున్నది.

దేశార్థిక పరిస్థితి పై జనసంఘ్ చర్చిస్తున్న తీర్మానంలో ఇందుకు సంబంధించిన సవరణలను, డాక్టర్ భాయి మహావీర్ ప్రతిపాదించారు. ఆయన తీర్మానాన్ని ఆయనే బలంగా ప్రతిపాదించారు.

ఈ సవరణలతో ఆయన తీర్మానాన్ని సవరణ పరిమితి నేడు ఆమోదించింది.

వ్యవసాయం నుంచి రైతు కుటుంబానికి లభించగల ఆదాయానికి ఒక పరిమితిగామాత్రమే ఈ రు 1500ల మొత్తాన్ని తాము చూస్తున్నామని కాని,ఆ కుటుంబానికి మొత్తం ఆదాయంగా సూచించడం లేదని డాక్టర్ మహావీర్ ఈ సందర్భంలో స్పష్టం చేశారు. ఇతరత్రా హెచ్చురాబడిని పొందే స్వేచ్ఛ, అవకాశాలు రైతులకు వుండాలన్నారు.

కుటుంబం నెలవారి ఖర్చు పరిమితి రు 2000లకు మించరాదన్న వాదనను కూడా జన సంఘం ప్రతిపాదనగా నేడు వినిపించజేసింది.

భూసంస్కరణలకు సంబంధించిన ఈ సవరణలను ప్రతినిధులు స్థూలంగా సంతృప్తితో ఆమోదించారు.

కాంగ్రెసు పాలనగల మరికొన్ని రాష్ట్రాలలో పార్టీ నిఘాసంఘాలు

చండీఘర్, మే 7: కాంగ్రెసు పార్టీ అధికారంలో గల మరికొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు నిఘాసంఘాలను కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఏర్పాటు చేయబోతున్నది. కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య అనుబంధ బృందాలుగా యిది పని చేస్తాయి.

ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ నిన్న ప్రకటిస్తూ యిది వరకే పంజాబ్, బీహార్‌లలో యీ సంఘాలు ఏర్పాడినట్లు తెలిపారు.

పార్టీ కార్యక్రమాల అమలులో యీ సంఘాలు కేంద్రం, రాష్ట్రం మధ్య అనుబంధంగా పని చేస్తాయి.

—:o:—

ఒరిస్సా పి. ఎస్. పి.

భువనేశ్వర్, మే 7: ఒరిస్సా పి. ఎస్. పి.ని కాంగ్రెసులో విలీనం చేసే ప్రతిపాదనను అమలు చేయబూనిన పి. ఎస్. పి. లోని వర్గాలతో కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ నేడు చర్చలు జరుపుతున్నారు.

బసవేశ్వరగుడి నుండి మహాదేవి విగ్రహం చోరీ

బెంగుళూరు, మే 7: బెంగుళూరు జిల్లాలోని కిట్టు జంగంపల్లిలోగల బసవేశ్వర దేవాలయంనుండి చరిత్రాత్మకమైన మహాదేవి దేవత విగ్రహం ఇటీవల దొంగిలింపబడిందని గ్రామ పటేల్ ఫిర్యాదు చేశారు.

కంచుతో చేయబడిన ఈ విగ్రహం 10 వేల రూపాయల విలువగలదని గ్రామ పటేల్ తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

కొత్తగూడెంలో లాటీ చార్జి

కొత్తగూడెం, మే 7: ఇక్కడ బెరియం కెమికల్స్ ఫ్యాక్టరీ ముందు పికెటింగ్ జరుపుతున్న సమ్మె చేస్తున్న పనివారిపై పోలీసులు లాటీ చార్జీ చేశారు.

అయిదుగురు మహిళా కార్మికురాండ్రు సహా మొత్తము 11 మంది గాయపడ్డారు. నలుగురికి తీవ్ర గాయాలు అయినాయి. ఆసుపత్రిలో గాయపడినవారికి ప్రథమచికిత్స చేశారు.

కెమికల్ పేపర్ నిర్మాణక సంఘం నిఘాసంఘం ఆమోదపరచవలసినదిగా కోరుతూ పనివారు నెల రోజులనుండి సమ్మె చేస్తున్నారు.

ఫాటిపార్టీ జరిపినందుకు నిరసనగా సింగరేణి బొగ్గు గనుల పనివారు ఒక గంట సేపు నిలువుదల చేశారు.

శాసనసభ్యుడు శ్రీ చేకూరి కాశయ్య రాష్ట్ర పి. ఐ. టి. యు. అధ్యక్షుడు శ్రీ పిన్నా సత్యనారాయణలు లాటీఛార్జీని ఖండించారు. ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవలసినదిగా కోరారు. (వ్య. వి.)

హరిజన, గిరిజనులకు 55 వేల గృహాల ఏర్పాటు

రు10కోట్లతో కార్యక్రమం: సాంఘిక సంక్షేమ డైరెక్టర్ వెల్లడి: వ్యవసాయ కూలీలకు ఇళ్లస్థలాలు

కడప, మే 7:

ఆంధ్రప్రదేశ్‌లో పది కోట్ల రూపాయల వ్యయంతో హరిజనులకు గిరిజనులకు 55 వేల గృహాల నిర్మింప సంకల్పించారు.

ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు. వచ్చే జూన్ నాటికి సంబంధించిన వేల గృహాలు పూర్తి కాగలవన్నారు. ఈ పథకాన్ని వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందుతుందన్నారు.

కేవలం వ్యవసాయ కూలీలకు ఉచితంగా ఇళ్లస్థలాలు యిచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం త్వరలో చేబూనుతుందని కూడా ఆయన వెల్లడించారు.

—:o:—

ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తూ ప్రధాని విశ్రాంతి

కేనని, మే 7: ప్రస్తుతం సిర్విస్ పర్వత విశ్రాంతి కేంద్రంలో విశ్రాంతి తీసుకుంటున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఉదయం పరిసరాల్లోగల వృక్షశ్రేణిలో కొంతసేపు ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ తిరిగారు.

1935లో యీ ప్రాంతాన్ని సందర్శించిన తరువాత శ్రీమతి గాంధి యిక్కడికి రావటం యిదే ప్రథమం. 1935 లో ఆవిడ యిక్కడికి 35కిలోమీటర్ల దూరంలో గల ఆల్మోరాలో విడిదిచేశారు. ఆల్మోరా కారాగారం నుండే జవహర్‌లాల్ నెహ్రూ తమ పుత్రిక ఇందిరకు వ్రాసిన లేఖలు "ప్రపంచ దర్శన" గ్రంథంగా ఆ తరువాత బాగా ప్రచారంలోకి వచ్చాయి.

1930లో మహాత్మాగాంధి వుండిన అనాసక్తి ఆశ్రమానికి కూడా శ్రీమతి ఇందిరా గాంధి నిన్న వెళ్ళారు.

నిన్న సాయంత్రం ప్రధాని స్థానిక పౌరులు మాజీ సైనికులు, రాజకీయ బాధితులతో సమావేశం జరిపారు.

కాశ్మీరు లో ప్రాంతంలో అతిక్రమణలు

స్థానికమైన చిన్న సంఘటన

ఖని టాస్ వివర్ణన

మాస్కో, మే 7: కాశ్మీరు ప్రాంతంలో జరిగిన కాల్పులరేఖ అతిక్రమణ గురించి మొదటి సారిగా సోవియట్ వార్తా సంస్థ 'టాస్' పేర్కొంటూ యీ సంఘటనను స్థానికమైన చిన్న సంఘటనగా అభివర్ణించింది.

క్రెమన్ ప్రాంతంలో భారతీయ పాకిస్థాన్ కాల్పులు జరిపినట్లు భారత్ చేసిన ఆరోపణతో టాస్ తన వార్తను ప్రారంభించింది.

వార్త రెండవ భాగంలో భారతదళాలే కాల్పుల విరమణను అతిక్రమించినట్లు పాక్ చేసిన ఆరోపణను పేర్కొంటూ అధికారిక వార్తా సంస్థ ఒక వార్త ప్రచురించినట్లు టాస్ పేర్కొన్నది.

—:o:—

జీవితభీమా ఉద్యోగుల ఆందోళన నిలుపుదల

సంస్థ అధ్యక్షునితో ఉద్యోగ ప్రతినిధుల చర్చల ఫలితం

బొంబాయి, మే 7: జీవిత భీమా సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. పూరితో చర్చలు జరిపిన దరిమిలా తమ ఆందోళనను తాత్కాలికంగా విరమించాలనీ, బోనస్ స్వీకృత నిరాకరణ ఉద్యమాన్ని విరమించాలనీ అఖిల భారత భీమా ఉద్యోగుల సమాఖ్య నిర్ణయించింది.

సమాఖ్య కార్యదర్శి శ్రీ చక్రవర్తి యీ విషయాన్ని నిన్న యిచ్చిన వెల్లడిస్తూ తమ కోర్కెలను గురించి అధ్యక్షునితో చర్చించామనీ, అన్ని అంశాలను చర్చల ద్వారా పరిష్కరించాలని శ్రీ పూరీ కోరుతున్నారనీ వివరించారు.

(3 వ కాలం తరువాయి)

గురించి మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చేసిన వ్యాఖ్యను శ్రీ నరసింహారావు ప్రస్తావిస్తూ, ప్రభుత్వం పెద్ద భూస్వామి అన్న విషయం తాను అంగీకరిస్తున్నానని, కాని ప్రభుత్వం తనకు లభ్యమైన భూమి చాలా భాగం పంచిపెట్టినదని, ఇప్పటికీ 20 లక్షల ఎకరాల భూమి, భూమిలేని పేదలకు పంచిపెట్టడం జరిగిందని అన్నారు. ఈ విషయం పరిశీలించేముందు ఆటవీ అవసరాల సమస్యను కూడా పరిశీలించవలసి వుందని ఆయన అన్నారు.

సిట్టబ్ ఆస్తులపై పరిమితిపై చౌదరి సంఘం సిఫారసును ప్రభుత్వం ఇంకా పరిశీలించలేదని, ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత కేంద్ర ప్రభుత్వానికి కూడా ఈ వివరాలు పంపడం జరుగు తుందని, వారి అభిప్రాయం తెలుసుకోవడం ఒకముఖ్యమైందని ఆయన చెప్పారు.

బ్యాంకుల సోషల్ కంట్రోలు బిల్లు ప్రయోజనాలను సిద్ధించడం జరుగుతుందని శ్రీ తిమ్మారెడ్డి ఆలోచనను ముఖ్యమంత్రి అంగీకరించారు.

ఈ కోలాలుపులు చేసే ముందు ప్రభుత్వం పరిశీలన్న ఇతర ప్రాధాన్య సమస్యలను గురించి ఆలోచించినదని, ఇంజనీర్ అడిగిన 10 కోట్ల రూపాయలు 7 కోట్ల రూపాయలకు మాత్రం ఈ ప్రభుత్వం కేటాయించాలని భావించడం జరిగిందని ఆయన అన్నారు.

నీటిపన్ను ప్రాంతాలలో గరిష్ఠ సంక్షేమ సంబంధించిన కానూను గరిష్ఠంగా ప్రతిపాదించడం కలిగిస్తున్నదనీ తేలితే ఇప్పుడుమరిచ్చిన సాధనాలు పరిశీలిస్తున్నదనీ, లోపాలు తేలితే అమలుపరచే శాసనం తెచ్చి జరుగవలసిందని అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులకు సమగ్ర చట్టం

ప్రభుత్వం పరిశీలనలో కలదని మంత్రి శ్రీ హయగ్రీవాచారి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: అన్ని స్థాయిలలో పంచాయితీరాజ్య సంస్థలకు ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో మార్పు చేయడానికి, సమర్థమైన సేవా సంస్థలుగా వాటిని రూపొందించడానికి సమగ్రమైన శాసనం రాష్ట్రప్రభుత్వం పరిశీలనలో కలదని పంచాయితీరాజ్య శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి చెప్పారు.

నిన్న వికారాబాద్ సమితిలోని ఆర్మదికలన్ గ్రామంలో పంచాయితీ కార్యాలయ భవనానికి ఆయన ప్రారంభోత్సవము చేశారు.

పంచాయితీరాజ్య సంస్థలకు ఎన్నికలు స్వేచ్ఛగా, అధికార రాజకీయాలకు అతీతంగా జరగాలని మంత్రి అన్నారు. సమితి సర్పంచులు జిల్లాపరిషత్ అధ్యక్షులు తమ ఎన్నికల సందర్భంలో తెచ్చే ఒత్తిడులను తొలగించే వ్యవస్థకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నదని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం కలదన్న అభిప్రాయం కలుగజేసే ఉద్దేశ్యంతోనే పంచాయితీ రాజ్ ప్రవేశపెట్టబడిందని ఆయన అన్నారు.

గ్రామాలలో జరిగిన అభివృద్ధి పంచాయితీరాజ్ సంస్థల వల్ల సాధించినదేనని, అయితే వాటిలోని దౌష్ట్యాలనుబట్టి గ్రామాలలో నాయకత్వము అభివృద్ధి చేయడంలో అవి విజయం సాధించినట్లు చెప్పలేమని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి సప్లయి సాధించిన గ్రామస్థులను మంత్రి అభినందిస్తూ, బ్యాంకులు ఇచ్చే ఋణాలను వ్యవసాయం, పరిశ్రమలు, పాడి పరిశ్రమ అభివృద్ధికి వినియోగించుకోవలసి సదిగా కోరారు.

దేశంలో పెద్ద ఎత్తున మార్పులు జరుగుతున్నవని ఆయన పేర్కొంటూ, బ్యాంకుల జాతీయకరణ, భూకమతాలపై ఆర్డినెన్స్ గురించి ప్రస్తావించారు. 10 కోట్ల రూపాయలు ఖర్చుతో హరిజనులకు రాష్ట్రంలో 55 వేల గృహాల నిర్మాణ కార్యక్రమాన్ని గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

—:o:—

హాంకాంగ్, మే 7: దక్షిణ వియత్నాం సరిహద్దులో ఒక్క నెలలోజులో స్థైగాన్ ప్రభుత్వ సైన్యాలకు అంగబలం నిస్సహాయం లోపం, సాధన సంపత్తి విషయంలోను లోపాలు మరియు నిస్సత్తువు సంభవించినట్లని జాతీయ విమోచన సంఘటన (వీట్‌కాంగ్) నిన్నరాత్రి ప్రకటించింది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 7:

విజయవాడలో అత్యధిక ఉష్ణోగ్రత 104.05 డిగ్రీలు.

మిస్టర్
రాజస్థాన్ స్టేట్ లాటరీస్
కోటా వారి డ్రా ఎలిమినేషన్
డ్రా తేది: 4—5—1972
ఒక బహుమతి రు. 1,000/—
No. C 049321
రు. 500 వంతున 2 బహుమతులు
No. A 091893 B 14.428
మరి పీపీలోగం ఇట్టి నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున కన్సోలేషన్ ప్రైజులుగలవు.
డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

వేలం ప్రకటన

ఇ. శాంతిలాల్ జైన్ సేల్ బ్రోకర్ నెం. 195-8 బజారువీధి తిరుపతి. ప్రైవేట్ నెం. 16092/64 — పిలిచిన కుదువపెట్టిన నగలు వాయిదా పోయినవి టికెట్ని వారము తీసుకోని కుదువనగలను తిరుపతి పంటవీధి నెం. 525 ఇంటివద్ద 29—5—72 తేదీ ఉదయం 10 గంటకు బహిరంగ యేలం వేయబడును. పటకల శ్రీరాములు శెట్టి, ప్రభుత్వము అనుమతించిన యేలందారు 12—6—144, బజారువీధి, చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు — భవనములు)

టెలిఫోన్ సూపరింటెండెంట్ ఫోన్: 257, పీలాపు

ఎబ్ టెండరు నోటీసు నెం. 1/72-73

23—6—72 వ తేది సాయంత్రము గం. 3—30 వరకు ప్రజాపనులశాఖ (రహదారులు—భవనములు) తో పనిచేయు కాంట్రాక్టర్లు, ఇందు యీ దిగువ పనులకు సంబంధించిన పనులకు వీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్ళకొరకు ధరఖాస్తులు (టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టివరిస్థితులలో తిరిగి వాపసు యివ్వబడదు. ఎక్స్ట్రాటెక్ యింజనీరు (రహదారులు — భవనములు) "III rd Other Remittance" నకు జమకట్టిన చలానాతో, సదరు 23—6—72 వ తేది లోపుగా సూపరింటెండింగు యింజనీరు, ప్రజాపనులశాఖ (రహదారులు—భవనములు) వీలూరు సర్కిలు, వీలూరువారి చేరునట్లుగా పంపుకొనవలెను.

టెండరు షెడ్యూళ్ళు 14—6—72 నుండి 19—6—72 వ తేది సాయంత్రము 5 గంటలు వరకు కార్యాలయము పనిచేయు దినములలో మాత్రమే యివ్వబడును. టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు.

ఇతరశాఖలలో I నుండి IIIవ తరగతివరకు పనిచేయుచున్నవారు, టెండరు షెడ్యూళ్ళు కాంట్రాక్టర్లు తమ పనిచేయు పద్ధతులను చలానాతో నిమ్ దరఖాస్తులతో పంపుకొనవలెను. ఇందులకు విత్తమైనచో టెండరు షెడ్యూళ్ళు ఇవ్వబడవు.

క్రమ సంఖ్య	పని వివరములు	ఎక్స్ట్రాటెక్ యింజనీరు	షెడ్యూలు ఖరీదు	ప్రథమ ధరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయుటకు పట్టు కాల పరిమితి	అర్హతగల తరగతి వివరములు
1	2	3	4	5	6	7
1.	నుంబూరు — అమరావతి రోడ్డు కి.మీ.13.66 నుండి సంగళగిపరకు తాడికొండ — రాయపూడి మీదుగా అభివృద్ధి చేయుట.					I నుండి IIIవ తరగతి వరకు.
	ఎబ్ వర్క్స్:— నుంబూరు —అమరావతి రోడ్డు తాడికొండవరకు కి.మీ. 13.66 నుండి 17.10 వరకు అభివృద్ధి చేయుట.	నుంబూరు	రు. 63	రు. 3600	12 నెలలు	
2.	—డిటో—					
	ఎబ్ వర్క్స్:— తాడికొండ—రాయపూడి రోడ్డు కి.మీ. 0.00 నుండి 8.00 వరకు అభివృద్ధి చేయుట.	నుంబూరు	63	3600	12 నెలలు	డిటో
3.	—డిటో—					
	ఎబ్ వర్క్స్:— తాడికొండ—రాయపూడి రోడ్డు కి.మీ. 8.00 నుండి 14.300 వరకు అభివృద్ధి చేయుట.	నుంబూరు	63	10000	12 నెలలు	డిటో
4.	—డిటో—					
	ఎబ్ వర్క్స్:— మంగళగిరి—రాయపూడి రోడ్డు కి.మీ. 1.00 నుండి 7.00 వరకు అభివృద్ధి చేయుట.	నుంబూరు	63	7000	12 నెలలు	డిటో
5.	—డిటో—					
	ఎబ్ వర్క్స్:— మంగళగిరి—రాయపూడి రోడ్డు కి.మీ. 7.00 నుండి 12.80 వరకు అభివృద్ధి చేయుట.	నుంబూరు	63	7000	12 నెలలు	డిటో
6.	—డిటో—					
	ఎబ్ వర్క్స్:— మంగళగిరి—రాయపూడి రోడ్డు కి.మీ. 12.80 నుండి 15.60 వరకు అభివృద్ధి చేయుట.	నుంబూరు	63	7000	12 నెలలు	డిటో
7.	—డిటో—					
	ఎబ్ వర్క్స్:— మంగళగిరి—రాయపూడి రోడ్డు కి.మీ. 5.6 నుండి తాడికొండ రాయపూడి రోడ్డు కి.మీ. 14.3 వరకు కలపు చూస్తూ రోడ్డు నిర్మించుట	నుంబూరు	63	3000	12 నెలలు	డిటో
8.	పోలవరం — పెద్దరావూరు — విజయవాడ రోడ్డు (జాతీయ రహదారి నెం. [illegible]) పై బ్రిడ్జి వద్ద రోటరీ [illegible] నిర్మించుట. (రూ. [illegible] అంచనా విలువ గల పనులు కొండి దివిసీమ)	పెనమలూరు దివిసీమ విజయవాడ	63	4000	9 నెలలు	డిటో
9.	[illegible] — దేవులపల్లి రోడ్డు కి.మీ. 0.00 నుండి 13.820 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	పెనమలూరు	63	5000	9 నెలలు	డిటో
10.	[illegible] — [illegible] రోడ్డు [illegible] — [illegible] కి.మీ. 6.[illegible] నుండి 11.278 వరకు సిమెంటు కాంక్రీటు [illegible].					
	[illegible]: కి.మీ. 9.20 నుండి 11.278 వరకు.	పెనమలూరు	63	10400	12 నెలలు	డిటో
11.	[illegible] — [illegible] రోడ్డు కి.మీ. 21.343 నుండి 24.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	పెనమలూరు	63	2000	6 నెలలు	డిటో
12.	[illegible] — [illegible] రోడ్డు కి.మీ. 24.00 నుండి 27.860 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	పెనమలూరు	63	4000	6 నెలలు	డిటో
13.	[illegible] — [illegible] రోడ్డు కి.మీ. 16.00 నుండి 22.80 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	పెనమలూరు	63	4400	9 నెలలు	డిటో
14.	పెనమలూరు — [illegible] —కొత్తూరు రోడ్డు కి.మీ. 50.00 నుండి 55 వరకు ప్రత్యేకమరమ్మతులు చేయుట.	పెనమలూరు	63	3300	9 నెలలు	డిటో

(సం) పి. వెంకన్న,
సూపరింటెండింగ్ ఇంజనీరు
రహదారులు — భవనముల శాఖ,
విజయవాడ, మ. గో. జిల్లా.

నిరుద్యోగులకు సదవకాశం

ఆటో విడిభాగములకు మంచి కమిషన్ లేక జీతముపై విరాట్ /పూర్తి రాలు పెట్టుబడి దినములకు నిమిత్తారి శుభాతిథులు, అధ్యక్షుకంపెనీకి రాయలెను. వివరములకు: Atlas Agneices (Regd) Office Sachdeva Motor Market (AP), Hamilton Road, Delhi-6, ఫోన్: 229441.

జ్యోతిషము

నిమిషములవారి భవిష్యత్తు దేవశాస్త్రి కే 85 నులభవిధులు రు. 6—25 కే. వి. వి. అడ్రస్. పేరు, వయసు చాలు. శ్రీ పలుకుంటెని జ్యోతిషాలయం—ఒంగోలు, (ఆం. ప్ర)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల (రహదార్లు మరియు భవనములు) శాఖ

ఎబ్ టెండరు నోటీసు నంబరు 11422/D1/71 తేది 21-4-72

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము
వెల్లూరు సర్కిలు, వెల్లూరు.

ఎబ్ టెండరు నోటీసు నంబరు 6/71—72 తేది: 18—12—71 మరియు సవరణ నోటీసు నంబరు 11422—D1—71 తేది 25—1—72, 23—2—72 మరియు 31—3—72.

శ్రీ క్రింద పేర్కొనబడిన పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 29—4—72 నుండి 26—5—72 తేదికి పొడిగించబడినది.

క్రమ సంఖ్య	పని పేరు	ఏ ఏ పేరు			
1.	పూర్వపేటు—నాయుడుపేట రోడ్డు అభివృద్ధిచేయుట పథకము క్రింద కి. మీ. 64/1—2 లో కాజవే అభివృద్ధిచేయుట మరియు కి.మీ. మీటరు 68/2 లో డిప్పు అభివృద్ధి చేయుట.				
2.	——డిటో—— కి. మీ. 65.0 నుండి 65.20, 68.0 నుండి 68.40, 75.20 నుండి 75.50 మరియు 76 నుండి 79 వరకు రోడ్డు వెంకరలను సరిచేసి కి.మీ. మీటరు 96 నుండి 106 వరకు తెరమ్ము వేడల్పు చేయుట.				

టెండరు షెడ్యూలు కొరకు ధరఖాస్తులు తేది 16—5—72 సాయంత్రము గంటలవరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు 19—5—72 నుండి 22—5—72 వరకు ఆఫీసు పనివేళలలోపలితో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

షరా:— ఇతర నిబంధనములలో మినహాయు మార్పులేదు.

సూపరింటెండింగు ఇంజనీరు.
ప్రజాపనులు రహదార్లు మరియు భవనముల శాఖ,
వెల్లూరు సర్కిలు, వెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ — మురుగునీటి పథకము విభాగము

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము,
స్పెషల్ డ్రైనేజి సర్కిల్, వీరాల, ఒంగోలు జిల్లా

టెండరు నోటీసు నెం. 1/72—73/472M

ఈ దిగువ పనులకు Lumpsum పారములో సీల్డు టెండర్లు 1, 2, 3 తరగతుల కాంట్రాక్టర్ల నుండి వేరొందిన ధరమీద నుండి దిగువ సంతకము దారుచేది 23—5—72 సాయంకాలము గం. 3—30 నిం. వరకు తీసికొని అదేరోజు సా. 4 గం. లకు తెరవబడును.

క్రమ సంఖ్య	పని పేరు	పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి	ధరావత్తు సొమ్ము	టెండరు ఫారము వెల	పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి
		నెలలు	రు.	రు.	నెలలు
1.	గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకాలోని భట్టిప్రోలు మెయిన్ డ్రైనుకు 8.00 కి.మీ.నుండి16.66 కి.మీ (మైలు 5/0 నుండి 10/3)వరకు అభివృద్ధి పరచుట.	4	4400	మామూలు	15—45
2.	—డిటో—16.6 కి.మీ నుండి 20.8 కి. మీ. (మైలు 10/3 నుండి 13/0) వరకు అభివృద్ధి పరచుట.	9	7900	మామూలు	15—45
3.	—డిటో—20.8 కి.మీ నుండి24.60 కి.మీ (మైలు 13/0 నుండి 15/3) వరకు అభివృద్ధి పరచుట.	6	8400	మామూలు	15—45
4.	—డిటో 24.60 కి.మీ నుండి36.00 కి.మీ (మైలు 15/3 నుండి 22 4) వరకు అభివృద్ధి పరచుట.	9	10000	మామూలు	15—45
5.	—డిటో 36.00 కి.మీ నుండి47.00 కి.మీ. (మైలు 22/4 నుండి 29/3) వరకు అభివృద్ధి పరచుట.	4	4500	మామూలు	15—45
6.	గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకాలోని భట్టిప్రోలు డ్రైయిన్ తెప్పు ఆరమును 0:0 కి. మీ. నుండి 4-60 కి. మీ. (మైలు 0/0 నుండి 2/7 వరకు) అభివృద్ధి పరచుట.	2	2000	మామూలు	15—45
7.	గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకాలోని నిజాంపట్నం డ్రైనును 0.0 కి.మీ నుండి 9:60 కి. మీ. (మైలు 0/0 నుండి మైలు 6/0) వరకు అభివృద్ధి పరచుట.	6	7000	మామూలు	15—45
8.	గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకాలోని పిట్టిబాగు డ్రైనును 0:0 కి.మీ. నుండి 5:7 కి.మీ. (మైలు 0/0 నుండి మైలు 3/4+330) వరకు అభివృద్ధి పరచుట.	4	3000	మామూలు	15—45
9.	గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకాలోని గుంటేరు డ్రైనును 0:0 కి.మీ నుండి 16:20 కి.మీ. (మైలు 0/0 నుండి మైలు 10/1) వరకు అభివృద్ధి పరచుట.	6	5000	మామూలు	15—45
10.	గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకాలోని వాడరేవు సాల్ట్ డ్రైనును 0.0 కి.మీ. నుండి 11.20 కి.మీ. (మైలు 0/0 నుండి 7/0) వరకు అభివృద్ధి పరచుట.	6	3000	మామూలు	15—45
11.	గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకాలోని తెనాలి డ్రైనును 20.4 కి.మీ. నుండి 25.0 కి.మీ. (మైలు 12/6 నుండి 15/5) వరకు అభివృద్ధి పరచుట.	6	5000	మామూలు	15—45

1. టెండరు డాక్యుమెంట్లు కొరకు దరఖాస్తులు ఈ కార్యాలయమునకు తే. 20—5—72 వరకు చేరవచ్చును. సదరు తేదీ తర్వాత చేరు దరఖాస్తులను పరిశీలించుట జరగదు.

2. టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, వీరాల వారి కార్యాలయమందు తే 18—5—72 తేదినుండి పనివేళల దినములలో ఉదయం 10—30 గం.ల నుండి సాయంత్రం 5 గం. వరకు యివ్వబడును.

3. టెండరు షెడ్యూలు ఖరీదు దిగువ హెడ్ క్రింద సబ్ ట్రెజరీలో చెల్లించి, దాని చలానాను టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొని దరఖాస్తులు జతపర్చవలెను.

"Public Works III other remittances out of deposit under schedules to the credit of E. E. P. W. D. Drainage division, Repalle."

టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు షెడ్యూలు పర్యవసానగా గాని, వారి అధికారము పొందిన ఏజెంట్లు ద్వారా గాని పంపబడవలెను.

4. ఎట్టి కారణములు తెలియపర్చకుండా, ఏ టెండరునైనను తక్కువ టెండర్లు కలిగినవి, ఏదేనియొప్పుకోను వారాలకులకు స్పెషల్ డ్రైనేజీ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారికి సంపూర్ణ అధికారము కలదు.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
స్పెషల్ డ్రైనేజ్ సర్కిల్, వీరాల.

మహాదిగడ్డ పథకం అమలు

ప్రభుత్వానికి విశాఖ పౌరుల విజ్ఞప్తి

విశాఖపట్నం, మే 7: మహాదిగడ్డ పథకం అమలు ప్రభుత్వం ఎలా అవుతుందో ఎరిగి ఉత్తరాంధ్ర ప్రాంతం రక్షణకు ఆమోదిస్తూ మీరాలు పోయి లాభాలు ఇచ్చునట్లు మహాదిగడ్డ పథకం రాజకీయ కారణాల దృష్ట్యా నిలిపివేయాలని నిర్ణయించినదానికి మించి రాష్ట్రమంత్రివర్గం ప్రజల పౌరులు, ప్రజాస్వామ్యానికి విరుద్ధ లేదా నిర్వహించాలని మహాదిగడ్డ ప్రాజెక్టు పాంతేతిక నిపుణులు, ఇంజనీర్లు కోరుతున్నారు. ఈ పథకంపై ఖర్చుపెట్టకే 58 లక్షల రూపాయలు వృథా ఖర్చుపెట్టడం జరిగింది. పెండుర్తి ఫిర్కా ప్రజల తరపున నమర్పించబడిన వినతి పత్రంలో ఈ విజ్ఞప్తి చేయబడింది.

మహాదిగడ్డ లోయదిందగల మెట్టం ప్రాంతంలో పక్కని రహదార్లు, తూములు, పంతెలు నిర్మించబడి, భారీ భారీ ట్రక్కులు జంక్ అడ్డదిర్మాగారం ప్రాంతానికి చేరు వలో పుట్టగలదు, స్వప్రయోజనపరులు అక్రమ ఇండ్ల స్థలాలు ప్లాట్లులుగా పెద్దు రెట్లకు అమ్మడానికి యత్నిస్తున్నారని పరిశ్రామిక పర్గాలవారన్నారు. ఇటీవల ఈ ప్రాంతంలోని ఎన్నికైన శాసనసభ్యుడు శ్రీ సాగి సూర్యనారాయణరాజు, మహాయ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారమే ఎంబంధ సమస్యలు ఇవ్వాలో అభ్యర్థించగా వున్నదని వారన్నారు. మహాదిగడ్డ రిజర్వాయర్ పథకం విశాఖపట్నానికి మంచినీటి సరఫరా కోసం, పారిశ్రామిక ప్రాంతం ముంపుకు గురికాకుండా రక్షించడానికి గూడా శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మంత్రులు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో వున్నారు. తరువాత రిజర్వాయర్ పథకం మంజూరు అయ్యే దశలో కూడా కొన్నివర్గాలవారు దానికి అడ్డుతగిలారు.

ప్రజల న్యాయం చేకూర్చేందుకు ఈ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని విశాఖలో ప్రముఖులు కోరుతున్నారు (స్వ.వి.)

కమతాల పరిమితులపై జనసంఘంలో విభిన్నాభిప్రాయాలు

భాగల్పూరు, మే 7: ఆర్థిక పరిస్థితిపై నిన్న లోక్సభలో జన సంఘం సాధారణ సమితిలో జరిగిన చర్చల తీర్మానములపై, కమతాల గరిష్ట పరిమితి ఏ మేరకు ఉండాలన్న విషయమై ప్రతినిధులలో విభిన్నాభిప్రాయాలు ఉన్నట్లు వెల్లడి అయింది.

కమతాల గరిష్ట పరిమితులను తగ్గించాలని పలువురు ప్రతినిధులు ముఖ్యంగా రాజస్థాన్‌కు చెందిన శ్రీ ఘనశ్యామ్‌తివారీ, హర్యానాకు చెందిన శ్రీ యశ్వంతుమహారీ, బీహారుకు చెందిన శ్రీ సురేశ్‌సింగ్ గట్టిగా వాదించారు.

జనసంఘం ధనిక వర్గాలను మట్టడం ఇష్టపడం అన్న కర్తవ్యంగా పెట్టుకొనక దేశంలో అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న పేదలకు అండగా నిలవాలని వారు అన్నారు.

రాజస్థాన్‌లో జన సంఘం యువజన విభాగం కన్వీనర్ అయిన శ్రీ ఘనశ్యామ్‌తివారీ మాట్లాడుతూ, జడుగురు సభ్యులతో కూడిన కుటుంబానికి 18 ఎకరాల భూమిని పరిమితిగా నిర్ణయించాలని, 1954లో పార్టీ ఎన్నికల ప్రణాళిక సూచించిన గరిష్ట పరిమితి కంటే ఇది 12 ఎకరాలు తక్కువని అన్నారు.

పార్టీ అధికారవర్గం ఆలోచనను మార్చి మన్నిస్తూ ఆర్థిక తీర్మానం రాజ్యాంగం 29వ సవరణ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. శ్రీయుతులు తివారీ, కుమార్, ఈ సవరణకు కొంతవరకు మద్దతు ఇస్తున్నారు.

గరిష్ట పరిమితిని 18 ఎకరాల కంటే తగ్గిస్తే తప్ప మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని జన సంఘం కోరరాదని శ్రీ తివారీ అన్నారు. అయితే బీహార్‌కు చెందిన శ్రీ లాల్‌ముని చౌబే మాట్లాడుతూ కమతాల పరిమితిని ఇంతా తగ్గించడం ఎంతమాత్రం సమంజసంకాదని, కమతాల పరిమితులకు, పట్టణ ఆస్తులపై పరిమితులకు మధ్య కొంత సమన్యయం ఉండాలని తెల్పారు.

పంజాబ్ మాజీ మంత్రి శ్రీ మన్‌మోహన్ కలియా ప్రసంగిస్తూ, కుటుంబానికి 30 ఎకరాలకంటే తక్కువ భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయిస్తే, ఆ కమతం ఆర్థికంగా గిట్టుబాటుకాదన్నారు.

సమస్త ధనాన్ని విరోధించబడిన ఆవశ్యకతపై పార్టీ దృఢవైఖరి అనుసరించాలని ప్రతినిధులు కోరారు.

ఢిల్లీకి చెందిన శ్రీ దల్‌జీత్‌కుమార్ ఆర్థిక తీర్మానానికి సవరణలు ప్రతిపాదిస్తూ పెద్దు విలువగల కరెన్సీ నోట్ల విలువను తక్షణం రద్దు చేయాలన్నారు. మరొక ప్రతినిధి శ్రీ మదన్‌లాల్‌ఖన్నా ఒక కుటుంబం చేయదగు పొలుసరి ఖర్చును రు 25 వేలకు పరిమితం చేయాలని సూచించారు. ఈ పరిమితికి మించి ఖర్చు పెట్టిన వారికి ఆరు మాసాలు జైలు శిక్ష విధించాలన్నారు.

బీహార్ మాజీమంత్రి శ్రీ రామ్‌రికార్ సింగ్ మాట్లాడుతూ కమతాల పరిమితుల సమస్యను పరిశీలించి, మూడు మాసాలలో నివేదికను సమర్పించేందుకు పార్టీ ఒకసంఘాన్ని నియమించాలని సూచించారు. ఢిల్లీకి చెందిన శ్రీ ఇంద్రమోహన్‌సింగ్, వ్యక్తిగత రాబడి పన్నును పొలుసరి రు 7500 రాబడి వరకు మినహాయించాలన్నారు.

యు. పి. శాసన మండలి లోని జనసంఘం నాయకుడు శ్రీ నారాయన్ తివారీ ప్రసంగిస్తూ, 1957 నాటి ఎన్నికల ప్రణాళికకు పార్టీకి కట్టుబడి ఉండాలనీ, అయితే ఏరాష్ట్ర మైనా కమతాల పరిమితులను తగ్గించ దలిస్తే దానికి అందుకు తగిన స్వేచ్ఛ ఉండాలని అన్నారు.

గరిష్ట పరిమితిని 18 ఎకరాలు నిర్ణయించాలని మహారాష్ట్రకు చెందిన శ్రీ పి. ఆర్. పట్వర్ధన్ సూచించగా రిపబ్లికన్ భూములను పరిమితుల పట్టాలను పరిరక్షించేవారిని శ్రీ సురేశ్‌కుమార్ అన్నారు. కమతాల పరిమితుల నిర్ణయానికి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొనటం అన్యాయమని, దానివల్ల స్కిన్నర్ పిల్లలు నష్టపోతారని బీహార్ ప్రతినిధి శ్రీ జనార్దన్‌ప్రసాద్‌యాదవ్, మధ్యప్రదేశ్‌కుచెందిన శ్రీ బిజిలాల్‌వర్మ అభిప్రాయ పడ్డారు.

బీహార్ ప్రతినిధి శ్రీమతి రాధికారాయ్ నీటిపారుదల వసతులు లేని భూమికి పరిమితులను విధించడం మంచిదికాదనీ, తప్పని సరిఅయితే ఇలాంటి భూమికి మామూలు భూమికి విధించే పరిమితికి మూడు రెట్లు భూమిని అనుమతించాలనీ అన్నారు.

ఎన్నికల సంస్కరణలపై తీర్మానం ఆమోదం

వోటు హక్కు వయస్సును 21 సంవత్సరాలనుంచి 18 సంవత్సరాలకు, లోక్ సభకు లేదా రాష్ట్ర శాసన సభలకు పోటీ చేసే అర్హత సంపాదించే వయస్సును 25 ఏళ్ళ నుంచి 21 ఏళ్ళకు తగ్గించాలని జనసంఘం సాధారణ సమితి ఎన్నికల సంస్కరణలపై ఆమోదించిన ఒక తీర్మానం సూచించింది.

పార్టీ ఫిరాయింపులను నిషేధించేందుకు తక్షణం ఒక శాసనం తయారు చేయాలనీ, విడకడ్డలతో ఇచ్చే గ్రాంట్లనుంచి ప్రభుత్వాలు

(మిగతా 5వ కాలంలో)

కమతాల పరిమితులవల్ల కొద్దిమంది భూస్వాములకు మాత్రమే దెబ్బ

విశాఖపట్టణం సభలో ముఖ్యమంత్రి వివరణ

విశాఖపట్టణం, మే 7: బలహీన వర్గాల పంచాయితీ, వారి జీవన ప్రమాణాల పెంపుకం, సమాజంలోవారు ఇప్పుడు జరిగిన పైన శక్తులుగా రూపొందడం, దేశ రాజకీయ జీవనం ఇత్యాది విషయాలు మొన్న ఈ ప్రాంతంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగాలలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.

ఇక్కడ మున్సిపల్ స్టేడియంలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, కమతాల పరిమితులవల్ల కొద్దిమంది భూస్వాములకు మాత్రమే దెబ్బ తగులుతుందనీ వారు పరిమితుల విషయంలో గగ్గోలు చేస్తున్నారనీ అన్నారు. బలహీనవర్గాలకు రాజ్యాంగంలో చేసిన వాగ్దానాలను నెరవేర్చవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

విశాఖ పట్టణంలో పౌరులకు గల సదుపాయాలను ప్రస్తావించి, పరిస్థితి చక్కగా కరంగా ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు. నరసింహం వివేదిక అందిన పిదుట ముస్సిపాలిటీలను కట్టుదిట్టం చేసే యత్నం ప్రారంభం కాగలదని ఆయన చెప్పారు.

శ్రీ నరసింహారావు గిరిజన సహకార సంఘ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ, గిరిజనులు స్వశక్తిపై ఆధారపడటం నేర్చుకోవాలనీ, విరాళాలపై ఆధార పడరాదనీ తెల్పారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కె. భీమరావు ప్రసంగిస్తూ, గిరిజనులను బయటవారు కొల్లగొట్టడాన్ని నిరోధించేందుకు కార్పొరేషన్ ద్వారా గిరిజనులకు ఋణాలు ఇప్పించాలన్నారు. నిత్యావసర వస్తువుల స్టోర్సుకు తగిన భవనాలు నిర్మించాలని కోరుతూ, ప్రభుత్వం పోను ఇచ్చినట్లయితే, ఋణాలు ఇవ్వడానికి బాంకులు సిద్ధంగా ఉన్నాయని తెల్పారు. ఈ సందర్భంలో గిరిజన సహకార సంఘానికి తోడ్పడవలసిందని ముఖ్యమంత్రిని ఆయన కోరారు.

పలవాపురంపద్మపెడ్యాల్డ్ కులాల సహకార హౌసింగ్ కాలనీలో 55 ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన జరిపారు. ఆ ప్రాంతానికి మంచినీటి సరఫరా నదుపాయాలు కల్పించవలసిందిగా శాసన సభ్యుడు శ్రీ పాతిన సన్యాసిరావు ముఖ్య మంత్రిని అర్థించారు.

ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం రజతోత్సవ ఆతిథి గృహ నిర్మాణానికి కూడా శ్రీ పి. వి. నరసింహారావు శంకుస్థాపన జరిపారు. ఈ భవనాన్ని పూర్వ విద్యార్థులు విరాళాలతో నిర్మిస్తున్నారు. దీనికి ఎత్తుకు ఎత్తు గ్రాంటు ఇవ్వాలని ఆరోగ్య వైద్య శాఖల డైరెక్టరు శ్రీ ఎస్. ఎం. హెచ్. జాఫ్రీ సూచించారు.

ఒకటెన్నవారి గ్రామంలో ముఖ్యమంత్రి నైలాన్‌నూలు, వలలు నేస్తూ వారికి అందజేస్తూ, ఈ పథకాన్ని సక్రమంగా నివియోగించుకోవలసిందని హితవు చెప్పారు.

నిన్న ఉదయం జరిగిన బహిరంగ సభలో మంత్రి శ్రీ భీమరావు తెనె మొదలైన వస్తువులను ప్రవేశపెడుతూ, గిరిజనులకు నేరుగా సేవ చేస్తున్న వికాస సంస్థకార్పొరేషన్ అని అన్నారు. రాష్ట్రపతి సందేశం కం ఒక ఫలకాన్ని మంత్రి శ్రీ భట్టం శ్రీరామ మూర్తి ఆవిష్కరించారు. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. చంద్రమౌళి కూడా ప్రసంగించారు. (స్వ.వి)

కూపలేము

సెంట్‌ఆన్స్‌గర్ల్స్ హైస్కూల్లో పని చేయుటకు పూర్తి యోగ్యతలు గల ఉపాధ్యాయినులు కావలెను. పోస్టులలో ఉండుటకు తయారుగ ఉన్నవారికి ప్రాముఖ్యత యివ్వబడును.

1. Science teacher CBZ Group B. Ed
1. గ్రేడ్ II తెలుగు పండిట్ B. A. తెలుగు B. Ed,

ఇంటర్వ్యూ :— 3—6—72.

అప్లికేషన్లు ఈ దిగువ అడ్రసులో 28.5.72 వరకు మాత్రమే స్వీకరింపబడును.

Head-Mistress,
St Ann's Girls H. School
Kakinada-2. E. Godavari Dt.

వరుస కావలెను

23 యింట్ల పిల్లలు, అందమైన లి యమ్ ఏ యిలో ల వాయులు కుట్టుకు తగిన వరుసు కావలెను. కులములో నిమిత్తము లేదు. వివరములతో వివరములై వ్రాయండి. బాక్సు నెం: 1718, Co / ఆంధ్రపత్రిక ఎంబుడెట్టివరు, మద్రాస్—1.

వేలము అమ్మకము

ఇండియన్ గ్రనైట్ మెయిలు సంబ్, హైదరాబాద్ తేది 17—6—72 ఉ. 11 గంటలకు మ. వి పరిధిలో ఎస్ బ్రాంచ్ (బాత్రూం, ఫ్లోరింగ్స్, స్టాయిలు నెస్కల్ బ్రాండ్, ఏ ఎస్ ఎంజి. బ్రాస్, మరియు ఆర్చెస్ మరియు మెషీనరీలున్నవియా కలుపుకుని ఇండియా బైతులో సలమ్, హైదరాబాద్‌నందు, 17-5-72 వ తేదీ సా. 4 గంటలకు హైదర్షాహ్ హైగా ప్యాలెస్ సికిందరాబాద్‌నందు తేది 18-5-72 ఉ. 10—30 గంటలకు జీన్, బి. ఇ. ఆఫీసు, సికిందరాబాద్ నందు తేది 18—5—72 వ 12—30 గంటలకు కారు, మరియు మోటారు సైకిళ్ళన్నవి మిలిటరీ ఫార్మ్స్ సికిందరాబాద్ నందు తేది 18—5—72 సా. 3 గంటలకు (మ్యూజియం, (డిస్పోజల్ డైరెక్టరేట్‌వారి తరఫున) చంద్రమణి అండ్ కంపెనీ, మద్రాస్—1వారిచే బహిరంగ వేలములో విక్రయింపబడును. (ఫోన్: 21276)

ఆర్టిలరీ సర్వ్ మిడ్‌వైఫుల శిక్షణ తరగతులు

భారత ప్రభుత్వమువారి కుటుంబ నియంత్రణ పథకముక్రింది ప్రతిపాదింపబడి, ఆంధ్ర మహిళాసభ నర్సింగ్‌హోమ్, 3, అడయార్ బ్రిడ్జిరోడ్, మద్రాస్ 28 యందు తెలుగులో బోధించు రెండు యేండ్లకోర్సునందు ప్రవేశము పొందుటకై అర్హతపరీక్షలలో స్త్రీ అభ్యర్థులనుండి దరఖాస్తు కోరబడుచున్నవి. ఈ శిక్షణ తరగతులు 1972 ఆగస్టు 1వ తేదీనుండి మరియు 1972 డిసెంబరు 1వ తేదీనుండియు ప్రారంభింపబడును. అర్హతలు ఖచ్చితము 8 వ తరగతి / స్టాండర్డ్ అయినా ఉత్తీర్ణులై యుండుటా, తేది 31-7-1972 నాటికి 17 యేండ్లు పూర్తి అయినవారుగా నుండవలెను. ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును. ఇందుకు సంబంధించిన ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారమును ఆనరరీ శ్రమరీ నుండి మనియార్డరు ద్వారా రు. 6/— (ఆరు రూ యలు మాత్రం) పంపి పొందవచ్చును. దరఖాస్తు ఫారము పంపవలసిన వారి పేరు, మరియు పూర్తి పోస్టల్ అడ్రసు, పెద్ద అక్

కేంద్రాన్ని, పార్టీని సంప్రదించి కమతాల పరిమితి నిర్ణయం

ఆర్డినెన్స్‌లో పేర్కొన్నది పరిమితికాదని పి. వి. వెల్లడి

పట్టణ ఆస్తుల గరిష్ట పరిమితిపై కేంద్రమే చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు

విజయవాడ, మే 7:

"భూగరిష్ట పరిమితి 18 ఎకరాలు వుండాలా? ఎంత వుండాలి? అన్న విషయం పార్టీతోను, ప్లానింగ్ కమిషన్‌తోను, ప్రధాని శ్రీమతి గాంధితోను, అందరితోనూ చర్చించి అందరి అందే పాలు తీర్చిన తర్వాత నిర్ణయం తీసుకొని ఆ విధంగా శాసనం తీసుకురావడం జరుగుతుంది. లోగా భూమి అన్యాక్రాంతం జరగకుండా నిరోధించేందుకే ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగింది. ఈ ఆర్డినెన్స్ విషయంలో ఎవరూ ఆందోళన చెందనవసరం లేదు. ఇది చిన్నరైతు లకు ఏంత మాత్రం హానికలిగించేది కాదు" అని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

ఈ ఆర్డినెన్సు ఎంతో కాలం వుండదు. వచ్చే శాసనసభ సమావేశం లోపలే భూగరిష్ట పరిమితి నిర్ణయం చెబుతాం. చట్టం అయే లోపల భూములు అన్యాక్రాంతం చేయకుండా నిరోధిస్తాం. ఆర్థిక వ్యత్యాసాలు తగ్గించడానికి, పెద్ద కమతాలు లేకుండా చేయడానికి భూగరిష్ట పరిమితి విషయంలో మేము నిర్దుష్టమైన కార్యక్రమాన్ని సిద్ధం చేస్తున్నాం. అదే విధంగా పట్టణ ఆస్తుల విషయంలో కూడా చర్యలు తీసుకుంటాం. నిన్న సాయంత్రం ఇక్కడ గాంధిజీ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక అమలు జరపడమే తమ ధ్యేయమని, ఆ ప్రణాళిక అమలుగురించి నేతాలు భూసంస్కరణలు అమలు జరుపుతున్నామని, దీనికి తిరుగులేదని అన్నారు.

ఖద్దరు గ్రామీణులు భూమిని కోల్పోతారని ప్రచారం చేస్తున్నారని, చిన్నరైతుల శ్రేయోభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, రెండు పూర ఎకరాలు, మూడెకరాలుగల రైతులకు రిజర్వు బ్యాంకు ద్వారా కోట్లాది రూపాయల బహిరాయం చేయడం జరుగుతోందని, సన్నకారు రైతులకు హానియంచేసే కార్యక్రమంకూడా నసిగుతున్నదని ఆయన విజ్ఞప్తి చేశారు.

పెద్ద రైతులు చాలా తక్కువ మంది వున్నారని ఉదాహరణకు ఒక గ్రామంలో 500 మంది రైతులుంటే, వారిలో 496 మంది చిన్నరైతులని, వీరంతా ప్రభుత్వం చర్యను సమర్థిస్తారని ఆయన అన్నారు.

ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌పై కోర్టులకు పోతామన్న బెదరింపులు చేస్తున్నట్టు తెలుస్తున్నదని, ఈ బెదరింపులకు భయపడమని ఆయన అన్నారు. పెద్దరైతులు ఈ ఆర్డినెన్సు దృష్ట్యా పరిమితికి మించి తమ వద్ద మిగ్గు భూమిని సాగు చేయకుండా బంజరుగా వదలివేస్తామని బెదిరిస్తున్నట్టు కూడా తెలుస్తున్నదని, అలాంటి ప్రయత్నాలను ఏంతమాత్రం సాగనివ్వమని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు అనుగుణంగానే మనం కార్యక్రమాలు అమలు జరుపుతున్నామని, భూమిని ఉత్పత్తి సాధనంగా వినియోగించుకోవాలి కాని బూజాకట్టిన పాత దృక్పథంతో చూడరాదని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి పన్నకారు రైతుల పాలిట కల్పవృక్షమని, చిన్న రైతులకు సమ్మం కలుగజేయడం ఎంతమాత్రం ఆమె అభిమతం కాదని, అదనుగుణంగానే తాము తమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చిన్న రైతులు తోడ్పడే విజ్ఞానశాస్త్ర కార్యక్రమాలు చేపట్టవలసిందిగా శాస్త్రజ్ఞులకు తాముంటిజ్ఞప్తి చేశామని ఆయన అన్నారు. రాజకీయ ప్రయోజనాలకోసం చేసే వక్రరేఖ ప్రజాలాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

పరిపాలనా యంత్రాంగంలో లోపాలను గురించిన విమర్శలను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం నిర్ణయించిన కార్యక్రమాలను ఉద్యోగులు అమలు జరిపేట్టు తీర్చాలనేని, వాటిని వ్యతిరేకించేవారు పదవులలో వుండలేరని స్పష్టం చేశారు.

పట్టణ ఆస్తులపై పరిమితి

పట్టణ ఆస్తులపై పరిమితి సమస్యను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ ఈ విషయంలో కూడా చాలామంది ఆందోళన చెందుతున్నారు. పట్టణ ఆస్తులపై పరిమితి పెట్టక తప్పదు. స్థలాలకు వివిధ పట్టణాలలో ఆస్తులు వుంటాయి. అన్ని ఆస్తులకు వర్తించే చట్టం చేయమని మేము ప్రధానిని కోరాము. పట్టణ ఆస్తులు కూడా అన్యాక్రాంతం జేయకుండా ఆర్డినెన్స్ చేయమని ప్రధానిని మేము కోరాము. అసెంబ్లీలోనే ఈ విషయంపై కూడా చర్చ తీసుకోవలసివస్తే అని అన్నారు.

కాంగ్రెస్ సమ్మ ఆర్థిక మెజారిటీతో గెలుచుకోవడం ప్రజలకు ముఖ్యమంత్రి కృతజ్ఞత తెలుపుతూ, ముఖ్యంగా క్రిష్ణమని జిల్లాకు విజయవాడలోని నియోజక వర్గాల నుండి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, విజయవాడ పౌరుల చైతన్యాన్ని నిరూపించిన సందర్భాలకు పాడికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాద్ వచ్చినప్పుడు, ఇందిరాగాంధి ప్రభావంవల్ల కాంగ్రెస్ 219 సీట్లు గెలుచుకున్నదన్న అభిప్రాయం పొరపాటని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకం కానిదే, తమపని చేసేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారు అన్నారు. ఇందిరాగాంధి ప్రజల ముందు పెట్టిన కార్యక్రమాలు నెట్టి, వాటిని అమలు జరపడంలో నెట్టి, వాటిని అమలు జరపడంలో అమెకుగల జిత్పట్టు ప్రజలకు నమ్మకం వున్నదని, కాంగ్రెస్ కార్యక్రమాలు, సూత్రాలపట్ల ప్రజలకు విశ్వాసం కలదన్న ప్రధాని మాటలు వాస్తవమని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రణాళికను అమలు జరపడమే తమ ధ్యేయమని, ఇప్పుడు కార్యక్రమాలు అమలు జరిపే దశ వచ్చాడని, వీటి అమలులో తోడ్పడవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఇస్మాయిల్ సంగం

సభకు అధ్యక్షత వహించిన పి. సి. సి. అడ్వొకేట్ సంఘాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, ప్రభుత్వం భూకుమతాలపై తెచ్చిన ఆర్డినెన్సును మీ రించి, విప్లవాత్మకమైన మార్పులు తేవాలని చేసిన వాగ్దానాలను నిలుపుకోడానికే తాము కార్యక్రమాలు అమలు జరుపుతున్నామని ఎ. ఐ. సి. సి.లో చర్చించిన తర్వాత భూగరిష్ట పరిమితి నిర్ణయిస్తామని, ఎవరినీ హింసించడం తమ ఉద్దేశం కానదని అన్నారు.

భూస్వాములు పంటలు పండించలేమని బెదిరిస్తున్నారని, అప్పుడు చిన్న రైతులు వాటిని తీసుకుని సాగు చేయగలరని, పంటలు పండించకుండా చేసే కుయత్నాలను సాగనివ్వమని ఆయన అన్నారు.

మొన్నటి ఎన్నికలలో పరిణామాత్మకమైన మార్పులు వచ్చినవని, శాసనసభలోని 287 సీట్లలో 280 సామాన్య ప్రజలకు లభించినవని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాకుండా చేయాలని ధనవంతులు ప్రయత్నించారని కాని కాంగ్రెస్‌కు 219 సీట్లు వచ్చినవని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు జవాబుదారీవుంటు ఆయన అన్నారు. పార్టీ క్రమశిక్షణకు బద్ధులు. కాని వారిపై బ్యాలీసుకున్నంతకు ప్రజలు హర్షించారని, కాంగ్రెస్‌ను నమ్మని పంతాన్ నడుపుదానికి, ఇందిరాగాంధి ప్రగతి శీల కార్యక్రమాలు అమలు చేయడానికి తాము కృషి చేయగలమని ఆయన అన్నారు.

పరిపాలితులు, పురపాలక సంఘాలలో మార్పులు తేవాల్సిన అవసరం అభిమతమని, ముఖ్యమంత్రి ఆ విధంగా చేయగలరని ఆశిస్తున్నానని అంటూ, పేద వర్గాల శ్రేయస్సు కోసం అమలు జరిపే కార్యక్రమాలకు ఎవైనా అడ్డు అగితే ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమాల అమలులో ముఖ్యమంత్రికి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ కుందురి వెంకటకృష్ణారావు

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ కుందురి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ పరిపాలనాదక్షుడు, విద్యావేత్త అయిన శ్రీ పి. వి. ముఖ్యమంత్రిగా బాధ్యత వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం చేస్తున్న కృషి ఎవరు చేయలేదని ఆయన పేదలపాలిటి వెన్నెలని అన్నారు.

సంవత్సర వర్షాలు పేద ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేయవలసిన సమయం ఆసన్నమయిందని పేద ప్రజల బాధలు తొలగించే కార్యక్రమాలు పూర్తిగా అమలు జరిపేందుకు కృషి జరగాలని ఆయన అన్నారు.

పి. సి. సి. కార్యదర్శి శ్రీ చుక్కపాటి మాట్లాడుతూ పేద వర్గాల శ్రేయోభివృద్ధికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని అభినందించి ఉద్యోగులలోకూడా మార్పు అవసరమని వారు సక్రియంగా తమ విధి నిర్వహణ చేయనిదే కార్యక్రమాలు విజయవంత కావని అన్నారు.

ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ చదలవాడ వెంకట్రావు స్వాగతంచెప్పి ముఖ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. సాంకేతిక విద్యాశాఖామంత్రి శ్రీ మదన్‌మోహన్ పలువురు శాసన సభ్యులు, సభ్యురాండ్రు వేదిక అలంకరించారు.

విజయవాడ శాసన సభ్యులు డాక్టర్ దువ్వూరిపాటి రామారావు, శ్రీ ఆసిఫ్ పాషాలు ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నాయకుత్వాన్ని ప్రశంసించారు.

వివిధ సంస్థలు వ్యక్తులు ప్రారంభంలో ముఖ్యమంత్రికి పూలహారాలు సమర్పించారు.

శాసన సభ్యురాలు శ్రీ పి తి విజయరామానుజం వందన సమర్పణతో సభ ముగిసింది.



ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఇటీవల శ్రీశైలం సున్నిపాయ్యపస్తాను అలయాన్ని సందర్శించినప్పుడు దృశ్యం

పట్టణ ఆస్తులకు రు. 5 లక్షలు గరిష్ట పరిమితి

చౌదరి సంఘం సిఫార్సు : పట్టణాస్తులు అన్యాక్రాంతం కాకుండా ఆర్డినెన్స్ జారీకి అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: రు. 25 వేలు, ఆంతకుమించిన జనాభాగల పట్టణాలలో 5 గురుగల కుటుంబానికి రు. 3 లక్షలఆస్తి గరిష్ట పరిమితి పెట్టాలని, జనగురికి మించి కుటుంబ సభ్యులుగల చోట ప్రతి ఒక్కరికి రు. 50 వేల ఆస్తి చొప్పున కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉన్నప్పటికి రు. 5 లక్షలకు మించి ఆస్తి ఉండరాదని రాష్ట్ర ప్రభుత్వానికి పట్టణ ఆస్తి, గరిష్ట పరిమితి సూచించవలసిందిగా ఏర్పాటు అయిన చౌదరి సంఘం వారు ఫిబ్రవరి 22 వ తేదీన ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.

హోటల్, సినీమా మున్నగు పరిశ్రమలకు ఈ గరిష్ట పరిమితి నుంచి మినహాయించరాదని సైతం సంఘంవారు సూచించారు. ఈ గరిష్ట పరిమితికి మించి రు. 2 లక్షలవరకు పరిహారం పూర్తిగాను, అపైన కొంతవరకు 50 శాతమును, అపైని 25 శాతము ద్రవ్య రూపేణా, లేదా పత్రము రూపేణా, లేక ద్రవ్యము, పత్రములలోను కూడా అన్యవచ్చునని వారు వివేదించారు.

తొండు లక్షలు పైబడ్డ జనాభాగల పట్టణాలలో, పట్టణానికి 8 కిలో మీటర్లు దూరంలోనున్న వ్యవసాయ భూములను కూడా ఈ ఆస్తి పరిమితులలోనికి తీసుకోవాలని సంఘంవారు తెలిపారు. ఒక రాష్ట్రము నుంచి మరియొక రాష్ట్రానికి అమ్మలు మార్పు జీలు లేకుండా కేంద్రము ఈ సంబంధంలో చట్టం చేయడానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభతోపాటు మరి రెండు ఎమిమిది రాష్ట్ర శాసనసభలు కూడా అలాంటి తీర్మానం చేసినవి. ఈ సంఘానికి అధ్యక్షులుగా శాసన సభ మాజీ కార్యదర్శి శ్రీ బి. వి. చౌదరి పని చేశారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, డాక్టర్ టి. ఎస్. మూర్తి, తెలుపతి పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ గురవారెడ్డి ఈ సంఘం సభ్యులు.

ఈ సంఘం 1971 లో నియమించబడింది. 12 మాసాలు పని చేసింది. 24 సిఫార్సులు నివేదించగా చేసింది. పట్టణాలలో మిగులుగా ఉన్న ఖాళీ స్థలాలను ప్రభుత్వం సేకరించి మురికివాడల స్థానే నివాసగృహాలను నిర్మించడానికి ఆ స్థలాలను ఉపయోగించాలని ఈ సంఘంవారు సూచించారు.

పట్టణాలలో ఆస్తులు కూడా ఒక పరిమితికి మించి అన్యాక్రాంతం చేయకుండా ఆర్డినెన్సు జారీ చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని కొందరు అనుకుంటున్నారు. కేంద్రానికే శాసనం చేసే అధికారం అన్నాక రాష్ట్ర ప్రభుత్వం శాసనం ఎల్లా చేస్తుందని మరి కొందరు అంటున్నారు.

—:o:—

విజయవాడ ప్లాట్ ఫారంపై వాణిజ్య ప్రకటనల ప్రసారం

విజయవాడ, మే 7 : విజయవాడ ప్లాట్ ఫారంపై నిన్నటినుంచిలౌడ్‌స్పీకర్‌లలో వాణిజ్య ప్రకటనలు చేయటం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ పద్ధతి ఇదివరకే హుబ్లీ, హైదరాబాద్ ప్లాట్‌ఫారాలపై ప్రవేశపెట్టారు. రోజూ సాయంకాలం 6.30 నుంచి రాత్రి 10 గంటల దాకా ఇవి ప్రసారంచేస్తారు.

అంతకుపూర్వం సాయంకాలం 5.30 గంటలకు విజయవాడ 5 వ నెంబర్ రైల్వే ప్లాట్ ఫారంపై నిర్వాటు చేయబడిన గోల్డ్‌కప్ అయ్యప్పస్వామి అమ్మకాల శాలకు శ్రీమతి మంగళా శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి పురప్రముఖులు పలువురు హాజరైనారు.

—:o:—

ఫిలిం కౌన్సిల్ ఏర్పాటు

కలకత్తా, మే 7: చలనచిత్ర పరిశ్రమను పునరుజ్జీవం చేసేందుకు పరిశ్రమ ప్రతినిధులతోను, రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులతోను జాతీయ స్థాయిలో ఫిలిమ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది.

కేంద్ర సమాచార సమాచారశాఖ సహాయమంత్రి (శ్రీమతి సందీప్తి సేన్‌గుప్తా) బెంగాల్ ఫిలిమ్ జర్నలిస్టుల సంఘం సమావేశంలో ఈ విషయం తెలుపుతూ చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలను చర్చించి దాని అభివృద్ధికి మార్గాలను కనుగొనడానికి ఈ ఫిలిమ్ కౌన్సిల్ కృషి చేస్తుందన్నారు.

చేనేతకారుల సమస్యల పరిశీలనకై శ్రీ పి.వి. హామీ

విజయవాడ, మే 7: ఉత్పత్తికి చెందిన ప్రతి రంగంలోనూ పెద్ద, మధ్య, చిన్న తరహా ఉత్పత్తి పద్ధతులనుసరించే వారి మధ్య తీవ్ర పోటీ కనపడుతున్నది. దీని సమన్వయం చేయాలే తప్ప పోటీకి మనం కారణాలను మాత్రం చర్చించి ప్రయోజనం లేదు. చేనేత పారిశ్రామికుల విషయంలో పవర్ మగ్గాలకు పోటీకి పోటీ వున్నది. ఈ విషయం దేశం మొత్తం మీద విధానానికి సంబంధించిన సమస్య కనుక కేంద్రం నుంచి కాని ప్రధాన మంత్రినుంచి గాని చేనేత పారిశ్రామికుల రక్షణకు ఎటువంటి ఆదేశాలు వచ్చినా వాటిని అక్షరాల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయగలదు అని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మిర్యాల ఇక్కడ హామీ యిచ్చారు.

శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షతన స్థానిక చేనేత ప్రదర్శనోత్సవ వేదిక పై జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చేనేత పారిశ్రామికుల సమస్యలను తాము విని చర్చించి అర్థం చేసుకుంటికి సర్వదా సిద్ధంగా వున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వారికి చేయగల సహాయమేదైనా వుంటే పరిశీలించి తప్పక సహాయం చేయగలము అని కూడా హామీ యిచ్చారు.

శ్రీ ప్రగడ కోటయ్య తమ అధ్యక్షోపన్యాసంలో చేనేత పరిశ్రమకు మిల్లు పరిశ్రమ పోటీనుంచి చట్టబద్ధమైన రక్షణ యిచ్చే విధంగా జాతీయాభివృద్ధి మండలికి విచేయించాలని దీనివలన స్వయం పోషకత్వం కోసం చేనేతకారులై జీవిస్తున్న రెండు కోట్ల మందికి ఆటంక రహితమైన జీవనోపాధి లభిస్తుందని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

దేశంలోనే గల కాన్పాచేస్ రంగానికి పెట్టుబడి దారీ రంగానికి పోటీ కనపడుతున్నది. కాని ప్రాథమిక సమస్య జనాభా అందరికీ ఉద్యోగావకాశాలు కల్పించటం అనగా స్వయంగా చేసుకొనే వృత్తులు కల్పిస్తే కూడా పుష్కలంగా కిందికి వస్తుంది. యంత్రంలో ఏవి చేసే వారికి చేతితో పని చేసే వారికి పోటీ తప్పటం లేదు. ఉదాహరణకి విశాఖపట్నం లో ఒక 50 మంది చేనులు పట్టే వారికి యంత్ర నూలు పై పెద్ద ఎత్తున ప్రభుత్వం రుణ సహాయం చేసింది. దాని దీనితో అనేక వందల మంది నిత్యకారులు తమకు చేనలు దొరకటంలేదని తమ వృత్తికి దెబ్బ తగులుతుంది అని ఆందోళన చెందుతున్నారు. అయితే యీ యంత్ర నేతల వారు సమాంతరంగా కొన్ని వెయ్యి మీటరు దాటి పోయి చేనలు పట్టాలన్న అన్నట్టు వున్నది. కాని మీరు ఆ దూరాన్ని తెప్పలో కొలుస్తారో? ఎలలో పట్టి చేసిన ఆపినా ఆ రహస్యం చెప్పి లేదు కదా ఇటువంటి సమస్య లను బాగా యోచించి సమన్వయం చేయాలి. అందరికీ తగు ఆదాయం వచ్చేలా చూడాలి.

తొలుత శ్రీ టి. రామకృష్ణయ్య స్వాగతం పలికారు.

ఆంధ్రప్రదేశ్ ప్రధానన్యాయమూర్తి శ్రీ గోపాలరావుఎక్బోటే షిమ్లా 28వ రాయపాటు ఉడ్‌లాండ్స్‌లో ఆనరరీ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేట్ల సంఘం సమావేశంలో ఉపన్యసించారు. (తెలుపునుంచి) సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వరదప్ప, చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు శ్రీ నటరాజన్, ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎక్బోటే, న్యా. సదాశివన్‌లు వున్నారు.

కాశ్మీర్‌లో కైయాన్ వద్ద తక్షణమే పోరు విరమణ

భారత్, పాకిస్తాన్ దేశాల ఉత్తర్వు

న్యూఢిల్లీ, మే 7:

కాశ్మీర్‌లో కైయాన్ ప్రాంతంలో పోరు విరమణకు భారత్, పాకిస్తాన్ దేశాలు ఉత్తర్వులు జారీ చేశాయి.

కైయాన్ ప్రాంతంలో భారత, పాకిస్తాన్ సైన్యాల మధ్య పోరాన్ని విరమించేయడానికి వలిసిన కృషి ఫలించినందని నిన్న సాయంకాలం లక్షణాలు జారీ చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

పోరాటాన్ని వెంటనే విరమించవలసినదిగా భారత, పాకిస్తాన్ దేశాల ప్రధాన సైనిక కార్యాలయాలు ఉత్తర్వులు జారీ చేశాయి.

ఈ ప్రాంతంలో మొన్న ఉదయం నుంచి పోరాటం జరుగుతోంది. భారత, పాకిస్తాన్ సైనిక ప్రధాన కార్యాలయాల మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా పోరు విరమణ ఒప్పందం జరిగింది.

వెంటనే పోరాటాన్ని విరమించవలసినదిగా భారత, పాకిస్తాన్ దేశాల సైనిక ప్రధాన కార్యాలయాలు ఉత్తర్వు జారీ చేసినట్లు ఢిల్లీలో వెలువడిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

కాశ్మీర్ రంగంలోని రిజా ప్రాంతంలో పోరాటం నిన్న సాయంకాలం 6 గంటలకు విరమించబడినట్లు పాకిస్తాన్ రేడియో ధృవపరచింది. అయితే యుద్ధక్రమణ జరుపకుండా భారత సైన్యాలను నిరోధించిన అనంతరం ఈ పోరాటం విరమణ జరిగినట్లు పాకిస్తాన్ తెలిపింది.

త్యాల్‌కు పది మైళ్ల దూరంలోని ప్రాంతంలో భారత సైన్యాల స్వాధీనంలోని స్థావరంపై పాకిస్తాన్ సైనికులు మొన్నటి ఉదయం దాడి చేసినందువల్ల పోరాటం ప్రారంభమైంది.

హైదరాబాద్, మే 6 : శ్రీ టి. ఎన్. దితియా, హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టరు తాము తయారు చేసిన మారుతి డబుల్ డెక్కర్ బస్సును ఆర్. టి. సి. అధ్యక్షుడు శ్రీ కమాలుద్దీన్‌కు బట్వాడా చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కె. రావు ఈ సందర్భంలో పాల్గొనారు.

డబ్బు కట్టలేదని నూరు టెలిఫోను కనెక్షనుల తొలగింపు

కాకినాడలో చర్య

కాకినాడ, మే 7: సుమారు నూరు మంది టెలిఫోను కనెక్షన్లు సకాలములో డబ్బు కట్టలేదు అనే కారణముతో ఒక గంట వ్యవధి నిస్తూ తీసివేయటం జరిగింది. ఆయాయ ప్రభుత్వ కనెక్షనులు, ప్రైవేటుకేయుల కనెక్షను కూడా ఉన్నాయి. ఒక ప్రైవేటుకేయుని కి సుమారు 6 గంటల ప్రాంతములో పోయిన తెలియజేసి ఆరు గంటలు పరిస్థితిని నిరూపించి కనెక్షను తీసివేయుట జరిగినది. ఈ కనెక్షను తీసివేయక ముందుగా ఈ డిపార్టుమెంటు వారికి సుమారు 6 గంటల ప్రాంతములో పోను చేయగా వారు వెళ్లి పోయారు అని మరునటి రోజు పది గంటలకు గాని డ్యూటీకి రారు అని ఎక్స్‌ఛేంజి వారు సమాధానము చెప్పారట. 20 గంటలు పోనును తాత్కాలికంగా నిలుపుదలలు చేయుట నగరములో అనేక మందికి విన్నిడుమును కలిగించింది. ఇలాగైనను తరిగి మరల కనెక్షు చేయుటకు ఫీజు రు. 25 లకు పెంచుట జరిగిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ఈ విధముగా టెలిఫోను డిపార్టుమెంటు వారి చర్య సీనుకొనుట ప్రభుత్వము ఈ విషయమై డిపార్టుమెంటు తీసుకొనవలసిన చర్యను గట్టిగా నగరములోని కొందరు డివిజనల్ యింజనీర్లు టెలిఫోను రాజమండ్రి ఫిర్యాదు చేశారు.

ట్రంకు కాల్స్ కూడా సరిగా దొరకవు. కాకినాడ— విజయవాడ, కాకినాడ— హైదరాబాద్, కాకినాడ— మద్రాసు స్టేషనుల మధ్య రోజులు తరబడి కూడా కాల్సు దొరకకపోవుట జరుగుతుంటుంది. ఫోన్ ఉపయోగించుకొనే వారు ఒక సంఘముగ ఏర్పడుటకు ప్రయత్నాలు జరుగుచున్నవని.

—:o:—

నాందిన్‌పై అమెరికా విమానాల బాంబింగ్

హనోయ్, మే 7: అమెరికన్ విమానాలు నిన్న నాందిన్ పట్టణంపై బాంబులు వేసినవి అధికార వర్గాల వారు చెప్పారు. నాందిన్ పట్టణం హనోయికి దక్షిణంగా అరవై మైళ్ల దూరంలో వున్నది.

పౌరులకు ప్రాణ నష్టం కలగడం, గాయపడడం జరిగిందని, వస్తు రూపేణాకూడా నష్టం జరిగిందని తొలి వార్తలు వచ్చాయి. న్యూక్లియర్ ప్యాక్టరీలు, నివాస ప్రాంతాలు దెబ్బతినట్టు తెలియవచ్చింది.

హైఫాంగ్‌లో విమాన దాడి హెచ్చరిక జరిగింది. మళ్లీనిన్న ఎత్తుగడగా అమెరికా విమానం ఈ ప్రాంతంలోకి చొచ్చుకు వచ్చిన ఫలితంగా ఈ హెచ్చరిక చేయబడినట్లు కనిపిస్తున్నది.

కంబోడియాలో 23 మంది మృతి

కమ్యూనిస్టు సేనలు నిన్న తెల్లవారు జామున నాంపెన్‌లోని జనవాసాల పై మూడు గంటల సేపు రాకెట్లతో దాడి చేయగా 23 మంది ప్రజలు మరణించారని, 138 మంది గాయ పడ్డారని కంబోడియా సమాచార మంత్రి తెలిపారు.

అర్హులకు ఎన్.జి.ఓలకు గృహాలు

కర్నూలులో మంత్రి శ్రీ మునుస్వామి సూచన: అరోరా నగర్‌కు శంకుస్థాపన

కర్నూలు, మే 7: కర్నూలు జిల్లా నాలుగవ శ్రేణి సిబ్బంది గృహ నిర్మాణ సంస్థ వారి అరోరా నగర్ కాలనీ నిర్మాణానికి మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి శంకుస్థాపన చేశారు.

రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ గృహాల నిర్మాణం చేబూనిన వాటిని అర్హులకు కొనుగోలు ప్రాతిపదికన్న సిబ్బందికి యివ్వాలని శ్రీ మునుస్వామి అన్నారు. ఎ. బి. సి. క్యాంపులలోని గృహాలు అర్హులకు కొనుగోలు ప్రాతిపదిక పై ఎన్. జి. ఒ. లకు అభ్యమయే విధంగా చూస్తామని మంత్రి శ్రీ మునుస్వామి అన్నారు. కర్నూలు పురపాలక సంఘం రోడ్డు పరిస్థితి పట్ల ప్రజాకోర్కెలు పట్ల మంత్రి అసంతృప్తిని వ్యక్తపరచారు. పరిస్థితిని మెరుగు పరచవలసిందిగా మునిసిపల్ చైర్మన్‌కు మంత్రి విజ్ఞప్తి చేశారు.

అందరికి గృహాలు సమకూర్చడం తిండి ఏర్పాటు చేసే మూడు సిద్ధాంతాలను ప్రభుత్వం అమలు జరుపుతున్నదన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. రాఘవేంద్ర రావు అధ్యక్షత వహించారు. అద్దె కొనుగోలు ప్రాతిపదిక పై నిర్మాణం చేసే లుబ్ధ యిస్తారన్నారు. పంచాయితీ బోర్డులను జిల్లా పరిషత్‌లను కొనసాగినివ్వాలని శాసన సభ్యుడు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి చెప్పారు.

ఎ. బి. సి. క్యాంపులలోని ఇండ్లను అద్దె కొనుగోలు ప్రాతిపదికన్న ఎన్. జి. ఒ లకు యివ్వడం మంచిదని ప్రభుత్వానికి నమ్మకం ఉండదని ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. రాజిరెడ్డి సెలవిచ్చారు.

శ్రీ డి. ఎస్. నాయుడు ప్రసంగించారు కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. శ్రీ విజయరాయ వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

స్పినిక్స్ ఖరీదు రూ. 18.98 లక్షలు!

న్యూయార్క్, మే 7: అతి పురాతనమయిన ఈజిప్షియన్ ప్రతిమ స్పినిక్స్ (తలనుని ముఖం, సింహం మొండెం కలది)ను ఇక్కడ నిన్న వేలం చేయగా శ్రీ రాబర్ట్ బ్రవర్ అనే ఆయన ఒక అజ్ఞాత వ్యక్తి కోసం 18.98 లక్షల రూపాయలు పెట్టి దానిని కొన్నాడు. ఈజిప్షియన్ పురాతన వస్తువుకు ఇంత వెల రావడం ఇదే మొదటిసారి. పది అంగుళాలు వున్న ఈ బొమ్మ క్రీస్తు పూర్వం 1410—1320 సంవత్సరాలమధ్య కాలం నాటిదని చెబుతున్నారు.

జూన్ నెలకు చక్కెర కోటా విడుదల ఉత్తర్వు

న్యూఢిల్లీ, మే 7 : భారత ప్రభుత్వంవారు 1972 జూన్‌నెలలో చాక్ డిపోలకు, నేరుగా మార్కెట్‌లోను విక్రయానికిగాను ఫ్యాక్టరీలనుంచి 325 వేల టన్నుల చక్కెర విడుదలకు ఉత్తర్వు చేసినట్టు అధికార ప్రకటన జరిగింది. జూన్ 1 నుంచి 30 వరకు ఈ విడుదల ఉత్తర్వులు అమలులో వుంటాయి.

పారిశ్రామిక సంబంధాలపై శాసనం: కేంద్రం కృతనిశ్చయం

ఖాదిల్కార్ ఉద్ఘాటన: కేంద్ర కార్మిక సంఘాలు ఏ సమస్యపైనా అంగీకారానికి రాలేని స్థితి

న్యూఢిల్లీ, మే 7 : పారిశ్రామిక సంబంధాలపై శాసనం నిర్మాణంలో ముందుకుపోగలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని కేంద్ర మంత్రి శ్రీ ఖాదిల్కార్ నిన్న పునరుద్ఘాటించారు.

మూడు కేంద్ర కార్మిక సంఘాలు జి. ఎస్. టి. యు. సి., ఎ. ఐ. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్. ఒ తుది సమావేశం, మీద పరిస్థితిలో ఎద్దతులు, యంత్రాగారం, కార్మిక సంఘాల గుర్తింపు, పారిశ్రామిక సంబంధాల విషయంలో ఒక అభిప్రాయానికి రాకుండానే ముగిసిపోయింది.

ఈ మూడు కార్మిక సంఘాలు ఒక అభిప్రాయానికి రాకపోతే, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి

ఎక్కువ కాలేజీలు ప్రారంభించడం ద్వారా ఉన్నతవిద్యకుప్రోత్సాహం

ఉన్నతవిద్యాశాఖ డైరెక్టర్ శ్రీరాజగోపాల్ వెల్లడి: రెసిడెన్షియల్ స్కూళ్లలో బోధనాభాషగా తెలుగు

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, మే 7: ఇతోధికంగా కళాశాలలు ప్రారంభించడం ద్వారా ప్రభుత్వము ఉన్నత విద్యను ప్రోత్సహిస్తుందని ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఏం. వి. రాజగోపాల్ చెప్పారు.

మన జిల్లాలో రెండుశాతం మంది మాత్రమే కళాశాల విద్య పభ్యసిస్తున్నారని ఆయన అన్నారు.

రాష్ట్రములోని మూడురెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ తెలుగు బోధనా భాషగా వుంటుందని, ఇంగ్లీషు కూడా గట్టిగా బోధించబడుతుందని ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఏం. వి. రాజగోపాల్ స్పష్టం చేశారు.

ఇటీవల ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ఈ పాఠశాలల్లో హిందీ కూడా రాష్ట్రీయమబడుతుందని, త్రిభాషా సూత్రాన్ని స్వచ్ఛితంగా అంటిపెట్టుకొని వుండటం గమనార్హమని ఆయన చెప్పారు.

నల్గొండ, హిందూపురం, తాడికొండల లోని ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇంగ్లీషు భాషను బోధించేందుకు ఇక్కడ ఒక ఆంగ్లేయుని రప్పించడం జరుగుతుందని శ్రీ రాజగోపాల్ చెప్పారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: బీహారు, తమిళనాడు, మహారాష్ట్రవంటి రాష్ట్రాలలో రెసిడెన్షియల్ పాఠశాలలు ఈచరకే ప్రారంభించబడినవి. ఫలితాలు ప్రోత్సాహకరంగా వున్నాయి.

కేవలము ప్రతిభ ప్రాతిపదికపైనే ఈ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకుంటారు. నల్గొండ ప్రాంతంలో చాలా వెనుకబడిన తెగలకు చెందిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశము లభించింది.

ప్రతి సంవత్సరము ఈ స్కూళ్లకు గాను ప్రభుత్వము రు. 5 లక్షలు ఖర్చు చేయవలసి వున్నది. సగటున ఒక్కొక్క విద్యార్థికిగాను రు. 2400 ఖర్చు అవుతుంది. రెండు వేలు గ్రాడ్యుయేట్ డిగ్రీయున్న వారిని రెసిడెన్షియల్ పాఠశాలల్లో అధ్యాపకులుగా నియమించడం జరుగుతుంది. విద్యార్థులకు అత్యధిక ఖర్చు వంతటిని రాష్ట్ర ప్రభుత్వము భరిస్తుంది. విద్యార్థులు తమ దుస్తులు ఉతుక్కోవలసి ఉంటుంది. తమ గదులను తామే పరిశుభ్రం చేసుకోవాలి. ఈ పాఠశాలల్లో సేవకులు వుండరు.

ఈ ఏడాది జూలైనుండి ఇదు, ఆరు, ఏడు, తరగతులు ప్రారంభించబడుతుంది. ఇక్కడ వుంటే ప్రతిజిల్లాలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించాలని ప్రభుత్వము ఉద్దేశము. కాలక్రమేణా ఈ పాఠశాలల సంఖ్య పెంచబడుతుంది.

డా. జగన్నాథరెడ్డి సూచన

ప్రతి కళాశాలలోను ఒక పరిశోధనా విభాగమును ఏర్పాటుచేసి, మన విద్యా వ్యవస్థలోను విద్యార్థులలోను లోటుపాట్లు ఏమిటో ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు కనుగొనాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. జగన్నాథరెడ్డి సూచించారు.

ఇటీవల ఇక్కడ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంతంలోని కాలేజీ ప్రిన్సిపాల్స్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, విశ్వవిద్యాలయాల, కాలేజీల విద్యార్థుల సంఖ్య పెరగడంతో ప్రిన్సిపాల్స్ ఎదుర్కోవలసి వచ్చే సమస్యలు కూడా పెరిగాయని డాక్టరు జగన్నాథరెడ్డి అన్నారు.

ట్యుటోరియల్ పద్ధతిని ప్రవేశ పెట్టాలని, ఈ పద్ధతిని ప్రోత్సహించని కాలేజీలను గుర్తించవలసిన, కాలేజీలకు లెక్చరర్ పోస్టులు మంచి గ్రంథాలయాలు, ప్రయోగశాలలు అవసరమని, వీటిని ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఏం. వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ, తీర్మానాలు చేయడం వలని పెట్టుకొని నిర్మాణాత్మకమైన, అర్థవంతమైన చర్చలు జరపాలని, పరస్పరం అభిప్రాయాలు వెల్లడించుకోవాలని, విద్యావ్యవస్థకు నూతన దృక్పథాన్ని ఇవ్వవలసి ఉన్నదని అన్నారు.

మనకున్న ద్రవ్యాధారాలలో జాగ్రత్తగా పథకాలు వేసుకొని ప్రస్తుత బోధనా పద్ధతిని పునరుజ్జీవింప చేయాలని ఆయన అన్నారు.

తొలుత డిప్యూటీ డైరెక్టరు శ్రీ చలపతి రావు సభ్యుల అతిథిని ఇతరులకు స్వాగతం చెప్పారు.

కన్వీనరు ప్రొ. సంజీవ్ రావు వారిని వందన సమర్పణ చేశారు.

———:o:———

శ్రీ కె: వి. కొండలరావుకు

మూర్తి వియోగం

కాకినాడ, మే 7: తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ కె. వి. కొండలరావు తల్లి శ్రీమతి అమ్మాజి వెంకయ్యమ్మగారు ఈ నెల 17వ తేదీన పిఠాపురం తాలూకా పుట్టం గ్రామములో స్వర్గస్థులైనారు. ఈమెకు శ్రీ కొండలరావుగారితో ఏడుగురు కుమారులు, ఒకకుమార్తె గలరు. పిఠాపురం పంచాయితీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ తుమ్మల శ్రీరామమూర్తి, డా: శ్రీ తుమ్మల శ్రీకృష్ణమూర్తి గారలు కుమారులు. శ్రీమతి వెంకయ్యమ్మగారు పుట్టం గ్రామములో అనేక జీవితపాద కుటుంబజనులకు సహాయకారిగా వుండేవారు.



వివిధ రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శుల, డైరెక్టర్లసమావేశాన్ని ఈనెల 4వతేదీన న్యూఢిల్లీ విజ్ఞానభవనంలో కేంద్రవిద్యాశాఖ స్టేట్‌మంత్రి ప్రొఫెసర్ ఎస్. నూరుల్ హసన్ ప్రారంభించారు.

శ్రీ విశ్వనాథకు వరంగల్‌లో సన్మానం

వరంగల్లు, మే 7: కవిసమ్రాట్, కళా ప్రపూర్ణ, శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు ఏ. వి. వి. కాలేజి ఆవరణలో ఏప్రిల్ 24వ తేదీ సాయంత్రం సన్మానం జరిగింది.

శ్రీ విశ్వనాథకు స్వాగతం చెపుతూ శ్రీ జె. లక్ష్మీనారాయణగుప్త శ్రీ విశ్వనాథ అవర వాల్మీకి యని, సమకాలికులమై వారిని దర్శించి గల్గడం సుహృద్భాగ్యమని అన్నారు. ఇంకా వారు రచనల్లో సూచించిన జాతీయతా భావ వాదర్శము నేటి యువతరానికి మార్గదర్శకమై, జాతి నిర్మాణానికి ప్రేరకం కాగలదని, పడిపోతున్న సాహిత్యపు విలువలనువారు సమర్థించారనీ, వారిని ఆంధ్రప్రదేశ్ లక్షిత కవిగా నిర్ణయించడం విజ్ఞతతోకూడిన నిర్ణయ మనీ ప్రశంసించారు.

సన్మాన సంఘ కార్యదర్శి డా. కె. సుప్రసన్నాచార్యులు, విశ్వనాథ ఒక్క తెలుగు వారికే కాక మొత్తం భారతదేశానికి భూషణ మని అభివర్ణిస్తూ, ఈ సభ ఏర్పాటు చేయడం సత్యనారాయణగారి వాఙ్మయాన్ని చదివేందుకు ప్రేరకంగా ఉండటానికే ఉద్దేశింపబడిందనీ పల్కారు.

తర్వాత శ్రీహరి రాధాకృష్ణమూర్తిగారు, విద్యోపాసకుల్లో విశ్వనాథ దివ్యుల కోవకు చెందినవారని, వారు సారస్వత మహా తపస్వి అనీ పొగడుతూ, తాము రచించిన కొన్ని ప్రశంసాపద్యాలను వినిపించారు.

శ్రీనాథుని పీఠన తారదకు విశ్వనాథుని ద్వారా మరో మహర్షిశిఖి సేకం జరిగిందనీ, ఆయనే ఒక జ్ఞాన పీఠమనీ గ్రస్తుతిస్తూ డాక్టరు ముదిగొండ శివప్రసాద్‌గారు గేయ రూపంలో ఆధునిక ఆంధ్రాంజలిని సమర్పించారు.

తర్వాత డాక్టరు కేతవరపు రామకోటి శాస్త్రిగారు సన్మానపత్రం సమర్పించారు. సన్మాన సంఘం తరపున జె. లక్ష్మీనారాయణగారు చందన తాంబూలాదులతో సత్కరించి, రూ. 1116 అను బహూకరించి విశ్వనాథను సన్మానించారు. మధుసూదన్ తాము వేసిన సత్యనారాయణ చిత్రాన్ని, దండమూడి సుశీలాదేవి సీతారాముల విగ్రహాలను విశ్వనాథగారికి బహూకరించగా, ఇంకా 15 ఇతర వివిధ సంస్థలవారు వారిని పుష్పమాలాంబృతులని చేశారు.

తమకు చేసిన సన్మానానికి సమాధానంగా శ్రీ విశ్వనాథ హాస్యం, వ్యంగ్యం మేళవించిన తమ సహజ ధోరణితో ప్రసంగిస్తూ తమకు ఈనాడు జరిగిన సన్మానం మిక్కిలి విలక్షణమైందిగా భావిస్తున్నామని ఎందుకంటే సన్మానం తలపెట్టిన ముగ్గురు కార్యకర్తలు ఉన్మాదియా ఘూనివర్మిటీతో సామాన్యులు కారని అన్నారు.

ఒక కవి బ్రతికుండగా అతని కావ్యం క్లాసిక్ గా అవడం చాలా కష్టమనీ, పి. శ. సెంటర్‌వారు విశ్వనాథ వాఙ్మయ పరిశోధన చేసే మహాత్కార్యం ద్వారా అదినికి పూనుకున్నారని, వారి ఈ ప్రణాళికకు 'విశ్వేశ్వర పూజ'గా గాబోలు తమకీ సన్మానం చేస్తున్నారని వారు హాస్యంగా అన్నారు.

తమ గురువుగారు వెల్లపిల్ల వెంకట శాస్త్రిగారి కవితా ప్రౌఢిమను పొగడుతూ, వారి కవిత్వంలో ఒక గడుసుతనం ఉండేదనీ, అట్లాగే తమలో కూడా అది ప్రవేశించిందనీ, ఉదాహరణకు తాము రామాయణ కల్పవృక్షం పీఠికలో రాసిన "అలవన్నయకుకలేదు...." అన్న పద్యంలో పైకి గురువుగార్ని పొగడుతున్నట్లు కన్పించినా, నిజానికి స్వోత్కర్షే ఎక్కువగా ఉందని, అయితే ఈ విధంగా త్రిప్పి చెప్పడం ఒక గడుసుతనమనీవారు ఉద్ఘాటించారు. తమవద్దకు వచ్చే కవులో తప్పులెక్కుండా రాసేవారు చాలా కొద్దిమందనీ, అయినా తాము కవులమనీ సంగీతజ్ఞులమనీ ఇంటికి వచ్చి ఎందరో తమవద్దనుండి ఆర్థిక సహాయం పొందుతుంటారనీ వారన్నారు. అయితే వజ్ర సురి కేలో విధంగా ఇలానే తాము సహాయం చేస్తూ, దాతగా ఉండాలంటే తమకు డబ్బు సుట్టి జోప్పే ఇలాంటి సన్మానాలే తోడ్పడుతాయనీ, జరీ కండువాలు, దోతుల చాపులు, పుష్పహారాలు సన్మానాలే అనిపించుకున్నా తమ కంత సన్నపని ఏమత్కారంగా అన్నారు విశ్వనాథ.

తణుకు, అనకాపల్లిలాంటి కొన్ని సన్మానాల్లో తామే ఛార్జీలు పెట్టుకొని ఇంటికి వెళ్లడం, ఉన్న డబ్బు కూడా అక్కడ సర్దటం లాంటివి కొన్ని దుర్ఘటనలు సంభవించాయనీ, వాటితో పోలిస్తే తమకు జరిగిన ఈనాటి సన్మానం మిక్కిలి ఘనమైందనీ అన్నారు వారు.

సరస్వతి మూర్తిత్వాన్ని అభివర్ణిస్తూ, సరస్వతి అంటే ఏమిటో, 'బృహదారణ్యకోపనిషత్తు'లో వర్ణించారని, ఆమె సాక్షాత్ పరమేశ్వరి అనీ, "యా కుందేందు తుషారహార ధవళా....." యని, ఆ జగత్తును అదుపులో తొలగించి చైతన్యాన్ని ప్రసరించేది ఆమెయే అని, అట్టి సరస్వతిని 'దివ్య' అని వర్ణించడం సమంజసం కాదని చెప్పుతూ, తమ ఉపన్యాసాన్ని సభికుల హర్షధ్వానాల మధ్య ముగించారు విశ్వనాథ.

డాక్టరు బి. రామరాజుగారు తమ అధ్యక్షోపన్యాసంలో విశ్వనాథ ఒక విచిత్రమైన మనిషి, మనిషి అని, ఆయన అన్ని అవార్డుల కన్నా అతీతుడని, అయితే ఆయన్ని అభిమానించే వారితోపాటు, ద్వేషించేవారు కూడా ఉన్నారని, ఎవరికీ కూడా నిర్వలనామోదాన్ని పొందడం సిద్ధాంకాదనీ, ఎవరి సంస్కారాన్ని బట్టివారు అర్థం చేసుకుంటారు కాబట్టి అభిప్రాయ భేదాలు ఉండక తప్పదనీ అన్నారు.

రామాయణాన్ని ఒక్కొక్కరు ఒక్కొక్క అంశతో వ్రాశారనీ, అయితే విశ్వనాథ 'రావణాసురుని' అంశతో వ్రాశారని విశ్వనాథతో సహా సభికుల హర్షామోదధ్వానాల మధ్య చమత్కరించారు.

శ్రీ టి. ఎ. రామారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీకాకుళంలో వేంకటేశ్వర కల్యాణమంటపం

మంత్రి మూర్తిరాజుచే ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, మే 7: దేవాదాయ శాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు మొన్న ఇక్కడ శ్రీ వేంకటేశ్వర కల్యాణ మంటపానికి నక్షత్రానికి ప్రారంభోత్సవం చేశారు. కొంతమంది పెద్దలు ఒక సంఘంగా ఏర్పడి కల్యాణ మంటపం ఏవిత్రతను కాపాడుతూ ప్రతి శనివారం భజనలు, హరికథా కాలక్షేపాలు నిర్వహించాలని, ప్రజలలో పెరిగే ఆసక్తి, ఉత్సాహాలను బట్టే ముందు ముందు ఇక్కడి అభివృద్ధి ఆధారపడి ఉంటుందని శ్రీ మూర్తిరాజు సలహా ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ అధ్యక్షుడు కీ. శే. శ్రీ పైడి నరసింహప్పారావు సేవలను మూర్తిరాజు కొనియాడారు. ఆయనే నీటికి శంకుస్థాపన చేశారు. శ్రీ మూర్తిరాజు, నీటి నిర్మాణానికి తోడ్పడిన 20 మందికి ధన్యవాదాలర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షులు శ్రీ జి. రంగరాజు సభకు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో శ్రీ జి. వి. లక్ష్మణరావు, పత్రం, కల్యాణ మంటపాల వివరాలు తెలియజేశారు. శ్రీ కృష్ణారావు ప్రజలు యథాశక్తి ఇంకా విరాళాలు యిచ్చి తోడ్పడలన్నారు.

మూర్తిరాజు సాగేశ్వర పాటా స్టూడియోలోని ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. మహిళా మండలిని చూశారు. అక్కడ శ్రీమతి తమ్మిరాజు హైమవతి మంత్రికి స్వాగతమిచ్చింది. అల్లవల్లిలో మూర్తిరాజు సత్రం భవనానికి ప్రారంభోత్సవంచేసి సూర్యభగవానుని దర్శనం చేసుకున్నారు. శ్రీ డి. గణపతిరావు ఆర్ఫ్‌వల్లిలో కూడా కల్యాణ మంటప నిర్మాణాన్ని మంజూరు చేయాలని, రు. 10వేలవెలుగల స్థలం దానంగా ఇవ్వబడుతుందని, ఆంధ్రప్రదేశ్‌లో సూర్యభగవానుడికి ఆలయం అల్లవల్లిలో తప్ప మరెక్కడా లేదని, ఈ ఆలయం గర్భగుడి, మీమాంతరిగి కట్టించడం అవసరమని విన్నవించారు. ఏ పనిలైనా సరే స్థానిక ప్రజలు ఖర్చులో సగం భరించేట్లయితే తతిమ్మా సగం తాను ఇప్పించగలనని మంత్రి హామీ ఇచ్చారు.

మాజీ ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ మూర్తిరాజుకు పౌరసన్మానం ఇచ్చారు. పౌర సన్మాన పత్రం సమర్పిస్తూ, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీఖిస్లి వెంకటరావు శ్రీకాకుళం పట్టణంలో ఆయుర్వేద వైద్యశాల నెలకొల్పాలని అర్థించారు. జిల్లా హెడ్ కోర్టర్స్ ఆస్పత్రి పట్టణానికి రెండు మైళ్ల దూరంలో ఉండి ప్రజలకు ఇబ్బందిగా ఉంటుని, అందువల్ల ఈ ఆయుర్వేద వైద్యశాల అవసరమని కోరారు. వెంకన్నపంతులు పత్రాన్ని మున్సిపాలిటీ 100 వీళ్లనాటి తన్ను సంగతి గమనించి ప్రభుత్వం అర్థిక సహాయం చేయాలని కోరారు. మంత్రి శ్రీ మూర్తిరాజు సమాధానమిస్తూ, ప్రజలు తమలోతాము ఘర్షణ పడకుండా సమైక్యంగా కృషిచేసి తమ అవసరాలను చెరవేర్చుకోవాలని సలహా ఇచ్చారు. ఇప్పుడు ప్రతి చోటా ఆసిపిటి ఉంది. అయితే దీనిని గురించి అదే పనిగా ఒకరిని గురించి మమర్శిస్తూ కూర్చుండే బదులు ప్రతివ్యక్తి తనమతాను సక్రమదిద్దుకొంటూ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తే బాగుంటుంది. గాంధిజీ రోజులలో పెద్ద పనులను గురించి అట్టే విమర్శించేవారు ఇప్పుడు మన నంగతి మనం మరచి ఇతరుల లోని తెడుగులను గురించి కూర్చోడటం అలవాటుగా తయారైంది. ఉత్తమ సిద్ధాంతాలతో సంఘం పురోగమించగలశక్తి అలవరచుకోకపోతే ఏదేమూ పైకి రాలేరు. కాబట్టి బస్సుటిమంత్రైనా సదాలోచన, సత్ప్రవర్తన అలవరచుకోవడం మంచిది అని శ్రీ మూర్తిరాజు హితబోధ చేశారు.

దేవాలయాల జీర్ణోద్ధరణకు ప్రజలు శ్రద్ధ వహించి తమవంతు డబ్బు తాము సేకరిస్తే ప్రభుత్వం కూడా అంత మొత్తం ఇస్తామంటని, ఈ జీర్ణోద్ధరణ కార్యక్రమాలు కంట్రాక్టర్ల ద్వారాగాక ప్రజలు తామే స్వయంగా నిర్వహించాలని మంత్రి సలహా ఇచ్చారు. (స్వ.వి.)

చేనేత పారిశ్రామికులు: పెట్టుబడి సమస్య

చేనేత పరిశ్రమను ఎదుర్కొంటున్న సమస్య అనేకములు. వాటిల్లో ప్రధాన మైంది పెట్టుబడి సమస్య. ఈ సమస్యకు కూడా ప్రభుత్వం నేటి వరకు సరైన పరిష్కార మార్గమును కనుగొన లేదు. గత రెండు దశాబ్దములుగా చేనేత పారిశ్రామికుల సహకార రంగములోని చేనేత పారిశ్రామికులకు పెట్టుబడిని సమకూర్చడానికి ఒక "సహకార కేంద్ర బ్యాంకు"ను, చేనేత సహకార సంఘాలు వెలుపల వున్న చేనేత పారిశ్రామికులకు పెట్టుబడిని సమకూర్చటానికి ఒక "పైనాన్సియల్" కార్పొరేషన్‌ను నెలకొల్పవలసిందని అర్థిస్తూ వున్నారు. దురదృష్టవశాత్తు, యీ కోర్కెను మన్నించటానికి మన ప్రభుత్వం సుముఖతను ప్రకటిస్తున్నప్పటికీ, యింతవరకు జరిగింది లేదు.

చేనేత సహకార సంఘాలలోని చేనేత పారిశ్రామికులకు పెట్టుబడిని సమకూర్చటానికి 1957లో రిజర్వు బ్యాంకుచే అంగీకరించబడింది. అప్పటికే చేనేత సహకార సంఘాలలోని పెట్టుబడులు వివిధ రూపాలలో హరించి పోయింది.

రిజర్వు బ్యాంకి నుండి ఋణం పొందటానికి అర్హత కలిగివున్న అన్ని చేనేత సహకార సంఘాలు కూడా రిజర్వు బ్యాంకు మంజూరు చేసిన ఋణాలను జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నుండి పొందలేకపోతున్నాయి.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులుబలపడటానికి ప్రభుత్వము వివిధములయిన సహాయాలను అందజేస్తున్నది. కొన్ని బ్యాంకులు నష్టపడగా, ఆ నష్టాలను పూడ్చటానికి ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేసింది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో ప్రభుత్వం సూటికి 51 వంతుల వాటా ధనాన్ని పెట్టింది. ప్రత్యేక సిబ్బంది ఖర్చులను ప్రభుత్వం భరిస్తూ వుంది. అయినప్పటికీ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు లాభసాటిగా పని చేయ లేక పోతున్నాయి. నాయిదా మీరిన అప్పులు మెండుగా పుండిపోయినాయి. ఈ కారణం వలన జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు రిజర్వు బ్యాంకు చేనేత సహకార సంఘాలకు మంజూరు చేసిన ఋణాలను తీసికొని పంపకం చేయలేక పోతున్నాయి. ఈ విధంగా మన రాష్ట్రములో గల 1000 ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో సగానికి పైగా పెట్టుబడిని పొందలేక పోయినవి.

చేనేత సహకారోద్యమము వలన చేనేత పారిశ్రామికులకు పెట్టుబడి సమస్య పరిష్కారమై సంవత్సరం పొడవునా పనులు టుందన్న నమ్మకంతో, చేనేత పారిశ్రామికులను ప్రోత్సహించి సహకార సంఘాలలో చేర్చాము. మరే రాష్ట్రములోను సూటికి 60 మంది చేనేత పారిశ్రామికులు సహకార సంఘాలలో చేరలేదు. మన ఆంధ్రప్రదేశ్‌లో ఆ రోజులలో వున్న 5 లక్షల చేనేతగ్గాలలోను 3 లక్షలకు పైగా సహకార సంఘాలలో చేరినవి. కాని ప్రయోజనం శూన్యము. ఈ నాడు చేనేత సహకార సంఘాలలో క్రమముగా పని చేయ కలుగు చుండిన చేనేత పారిశ్రామికుల సంఖ్య ఒక లక్ష కూడాలేదు. వారందరికి సంవత్సరం పొడవునా సహకార సంఘాలు పని చూపజాలక పోతున్నాయి.

ఇక మన రాష్ట్రములో మిగిలి పోయిన 4—5 లక్షల చేతగ్గాలలో, యే కొద్దిగనో స్వతంత్రంగా పని చేసుకొంటున్నవి. కాగా మిగిలిన వారందరూ హామీదారు వీవర్సు వద్ద పని చేస్తున్నారు. హామీదారు వీవర్సు పెట్టుబడి దారులు కాదు. వారంతా నాలుగైదువేల రూపాయల పెట్టుబడిని యేవో రూపములో సమకూర్చుకుని, పది మంది చేనేత పారిశ్రామికులకు పని కల్పిస్తూ, జీవనం చేస్తున్న సమర్థులైన చేనేత పారిశ్రామికులు. ఆ విధంగా రాష్ట్రములో లక్షల చేనేత పారిశ్రామికులకు పని చూపుచుండిన హామీదారు వీవర్సుకు పెట్టుబడిని సమకూర్చటానికై ప్రభుత్వం అంతవరకు యేర్పరచలేదు.

చిన్నతరహా పరిశ్రమలను వెలికొల్పి అభివృద్ధి చేయుటకై కేంద్రము చేస్తున్న అర్థిక సహాయానికి తోడు ప్రతి రాష్ట్రములో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థలను వెలికొల్పారు. కోట్ల కొలది రూపాయల పెట్టుబడిని సమకూర్చారు. దేశంలో గల చిన్నతరహా పరిశ్రమల సంఖ్య లేదా వాటిల్లో పని చేస్తుండిన పనివారి సంఖ్య సరిగా తెలియదు కానీ, అట్టి వారి సంఖ్య చేనేత పారిశ్రామికుల సంఖ్యలో 25 వ వంతు కూడా వుండదు. (అనగా సూటికి నల్గురు) అట్టి చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి, వాటి నిర్వహణకై సంవత్సరం పొడవునా సిబ్బంది, తదితరుల కోసం ఖర్చు పెట్టే డబ్బు కొన్ని వందల కోట్లరూపాయలు వుంటాయి. కాని చేనేత పరిశ్రమకు రిజర్వు బ్యాంకు ద్వారా మన రాష్ట్రములో సమకూర్చిన పెట్టుబడి 50 లక్షల రూపాయలు కూడా వుండదు. కాని అంత మొత్తం ప్రభుత్వం వద్ద రిబేటు రూపములో వుండి పోతున్నది. చేనేత సహకార సంఘాలు తీసికొన్న 50 లక్షల రూపాయల ఋణం పైన విధంగా వున్నాయి:

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన భూ కమతాల అన్యాక్రాంత నిషేధం ఆర్డినెన్సు పట్ల మహాసభ హర్షం వెలిబుచ్చింది. దీనితోపాటు పట్టణ ఆస్తుల పరిమితులను కూడా ప్రకటించాలి.

2. ప్రస్తుతం వున్న పంచాయితీ వ్యవస్థలో పరోక్ష ఎన్నికలున్నందువల్ల పెట్టుబడి దారీ, ధనిక వర్గాల చేతుల్లోనే యివి వుండిపోతున్నాయి. వీటిని రద్దు చేసి పంచాయితీ వ్యవస్థలో చేరుగా ఎన్నికలు జరిగే పద్ధతి ప్రవేశ పెట్టాలి.

3. వెనుకబడిన జాతులు కేవలం ఆర్థికంగా బలపడినంత మాత్రాన మాత్రమే అభివృద్ధికి రావటం జరగదు. వారికి రాజకీయాధికారి కూడా రావాలి. ప్రభుత్వంలో స్థానం కావాలి.

4. చేతి పనివారలకు చేరే సహకార సంస్థల స్థానకై ఏర్పాట్లు చేయాలి. వీటికి గాను బడ్జెట్‌లో కేటాయింపులు జరుగాలి.

5. రాజ్యాంగాన్ని సవరించి వెనుకబడిన తరగతులవారికి కూడా పేర షెడ్యూలు ఏర్పాటు చేయాలి.

6. నగరాలు, టౌండిలీలు, సెట్టి బలిజలు (రాయలసీమ) గాజుల బలిజ, యూడిగ బలిజ, శిష్ట కరణాలు దేవ తెలగలు, బొందురులు పాలికారి వారు, వీరిని వెనుకబడిన తరగతులలో చేర్చాలి.

మొత్తం 27 తీర్మానాలు మహాసభలు ఆమోదించాయి. ఈ తీర్మానాలపై ఏ. చక్రపాణి, మేమవత్ వెంకటేశ్వరరావు, భరణికోట రామలింగేశ్వరరావు, ఎం. కమలమ్మ (ఎం. ఎల్. ఎ.) ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ ప్రగడ కోటయ్య

మామూలు పట్టీ అపరాధపు పట్టీ చెల్లనన్నా వుండగా ప్రభుత్వం రిబేటు రూపములో 50 లక్షల పైన గుడ్డి గవ్వ కూడా పట్టీగా రావడం లేదు.

నందల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి స్థాపించిన చిన్నతరహా పరిశ్రమలు భారీ పరిశ్రమలను పోటీ చేయజాలకపోతున్నాయని గుర్తించి, చట్ట రీత్యా వాటిని భారీ పరిశ్రమల పోటీ నుండి సంరక్షించటానికి ప్రభుత్వం పూనుకొన్నది. అదే విధంగా బట్టల మిల్లుల, మరమగ్గాల పోటీనుండి చేనేత పరిశ్రమను చట్ట రీత్యా సంరక్షించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం యింతవరకు గుర్తించలేదు.

గత మార్చి 25 వ తేదీన పార్లమెంటులో మన ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్‌గారు ఒక ప్రణాళికను ప్రకటించారు. ఆ ప్రణాళిక మేరకు పబ్లిక్ సెక్టరు బ్యాంకులు కుటీర, గ్రామ పరిశ్రమలలో పని చేస్తున్నవారికి దారి ప్రక్కన టీ కొట్టు పెట్టుకున్న వారికి, వ్యవసాయ కూలీలకు, కుట్టు మిషన్ తదితర వృత్తులు అవలంబించిన వారికి, తక్కువవడ్డీలకు ఋణాలు యివ్వగలవు. ఈ ప్రణాళిక చేనేత పారిశ్రామికులు వర్తింపచేయడంలో అభ్యంతరం పుండరాదు. మన రాష్ట్ర ప్రభుత్వం జాతీయం చేయబడిన బ్యాంకుల అధినాయకులను సమావేశపరిచి, శ్రీ చవాన్ గారి ప్రణాళికను వెంటనే అమలు పరుచుటకొక విధానాన్ని రూపొందించడము వలన చేనేత పరిశ్రమను ఎదుర్కొంటున్న పెట్టుబడి సమస్య పరిష్కారం కాగలదన్న ఆశ వుంది.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెసు ఏర్పాటు

అధ్యక్షునిగా చదలవాడ వెంకటరావు ఎన్నిక

విజయవాడ, మే 7: స్థానిక స్టేడియం మైదానంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభలో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెసుకు అధ్యక్షునిగా శ్రీ చదలవాడ వెంకట్రావు ఏకగ్రీవంగా ఆ ఎన్నికైనారు. కార్యవర్గాన్ని నామినేట్ చేసుకొనేటందుకు శ్రీ వెంకట్రావుకు అధికారం యివ్వబడ్డది. ఈ సభలకు సుమారు వెయ్య మంది, 25 మంది స్త్రీ ప్రతినిధులు ఇవి పాల్గొనినారు.

నేటి ఉదయం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షతన సమావేశమై మహాసభల వారు ఆమోదించిన తీర్మానాలలోని ముఖ్యాంశాలు యీ విధంగా వున్నాయి:

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన భూ కమతాల అన్యాక్రాంత నిషేధం ఆర్డినెన్సు పట్ల మహాసభ హర్షం వెలిబుచ్చింది. దీనితోపాటు పట్టణ ఆస్తుల పరిమితులను కూడా ప్రకటించాలి.

2. ప్రస్తుతం వున్న పంచాయితీ వ్యవస్థలో పరోక్ష ఎన్నికలున్నందువల్ల పెట్టుబడి దారీ, ధనిక వర్గాల చేతుల్లోనే యివి వుండిపోతున్నాయి. వీటిని రద్దు చేసి పంచాయితీ వ్యవస్థలో చేరుగా ఎన్నికలు జరిగే పద్ధతి ప్రవేశ పెట్టాలి.

3. వెనుకబడిన జాతులు కేవలం ఆర్థికంగా బలపడినంత మాత్రాన మాత్రమే అభివృద్ధికి రావటం జరగదు. వారికి రాజకీయాధికారి కూడా రావాలి. ప్రభుత్వంలో స్థానం కావాలి.

4. చేతి పనివారలకు చేరే సహకార సంస్థల స్థానకై ఏర్పాట్లు చేయాలి. వీటికి గాను బడ్జెట్‌లో కేటాయింపులు జరుగాలి.

5. రాజ్యాంగాన్ని సవరించి వెనుకబడిన తరగతులవారికి కూడా పేర షెడ్యూలు ఏర్పాటు చేయాలి.

6. నగరాలు, టౌండిలీలు, సెట్టి బలిజలు (రాయలసీమ) గాజుల బలిజ, యూడిగ బలిజ, శిష్ట కరణాలు దేవ తెలగలు, బొందురులు పాలికారి వారు, వీరిని వెనుకబడిన తరగతులలో చేర్చాలి.

మొత్తం 27 తీర్మానాలు మహాసభలు ఆమోదించాయి. ఈ తీర్మానాలపై ఏ. చక్రపాణి, మేమవత్ వెంకటేశ్వరరావు, భరణికోట రామలింగేశ్వరరావు, ఎం. కమలమ్మ (ఎం. ఎల్. ఎ.) ప్రభృతులు ప్రసంగించారు.

గిద్దలూరు సమీపంలో సహకార వ్యవసాయక్షేత్రం

900 ఎకరాలలో ఏర్పాటు: శాసనసభాపతి శ్రీ రంగారెడ్డి వివరణ

గిద్దలూరు, మే 6: గిద్దలూరుకు నాలుగు మైళ్ల దూరంలో రాచర్లవద్ద ప్రభుత్వం మంజూరు చేసిన 900ం ఎకరాల ఆటవీ ప్రాంతాన్ని వ్యవసాయానికి లాయికీగా చేసి పదిలక్షల రూపాయిల వ్యయంతో ఒక ఉమ్మడి సహకార వ్యవసాయ క్షేత్రాన్ని రూపొందించాలని నిర్ణయించినట్లు శాసనసభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి తెలియ జేశారు.

రాచర్ల స

ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంటు ఇస్తున్న తీరుపై సమగ్ర పరిశీలన

ప్రభుత్వ యోచన: ఉన్నత విద్యారంగంలో సమస్యలపై ఎం. వి. రాజగోపాల్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 : ప్రవేటు ఎయిడెడ్ కళాశాలలలో విద్యా నివర్తుల కృషి ప్రమాణం దెబ్బతినకుండా ఉండే నిమిత్తం ఆ సంస్థల మేనేజిమెంట్లకు గ్రాంటు నిర్ణయించి, సకాలంలో విడుదల చేసేందుకు, ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతిని, విధానాలను క్షుణ్ణంగా పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతోంది.

విద్యా నివర్తుల సంఖ్యలో, ఉన్నత విద్యా డైరెక్టరు అయిన శ్రీ ఎం. వి. రాజగోపాల్ ఈ నిర్ణయం తెల్పుతూ, ప్రభుత్వ వాగ్దానాన్ని, నిల్బెట్టుకోడానికి దానికి గల స్తోమతను సమర్థించే ఆంతరాన్ని విస్తృతం కానిస్తే ఉన్నత విద్యా రంగానికి చెందినవిస్తృత భాగంలో పరిస్థితి నిమిత్తం వచ్చినవన్నారు.

ఇటీవల, ప్రత్యేకించి ఉన్నత విద్యా రంగంలో రెండు మూడు ప్రధాన సమస్యలు తీవ్రరూపం ధరించిన పని శ్రీ రాజగోపాల్ చెప్పారు. వీటిలో మొదటి దశకు సంబంధించినది. ప్రతి ఎయిడెడ్ ప్రైవేట్ కళాశాల ఆదాయానికీ, ఖర్చుకు మధ్యగల తేడాను ఆ సంస్థ మేనేజిమెంటుకు ప్రభుత్వం చెల్లించాలని దాదాపు పది సంవత్సరాల క్రితం డి. ఎస్. రెడ్డి సంఘం మరికొన్ని తర సూచనలతో పాటు సిఫార్సు చేసింది.

అప్పట్లో దానిని చాలా ప్రగతి శీలక చర్యగా అంతా మెచ్చుకున్నారు. ప్రస్తుతం చెల్లవలసిన ప్రైవేట్ కళాశాలలు పెరిగడానికి అదికారణమైంది. దానిని ఒక చారిత్రాక చర్యగా పరిగణించడం జరిగింది. అయితే ఈ నాడు పరిస్థితి చాలా వరకు మారి పోయింది. వ్యవహారం అంతవంతస్థితి రహిగా లేదు. వనరుల కొరత కొనసాగడం వల్ల, ప్రభుత్వం, ఈ కొత్త కళాశాలల ఆర్థిక అవసరాలను తీర్చలేక పోతుంది. ఈ నాడు ప్రభుత్వ సంస్థలకు అనేక రెట్టుల క్రింద భారీ ఎత్తున జకాయిలు, గ్రాంటు చెల్లించ వలసి వుంది. ఈ బకాయిలను ఆడిట్ చేయడం, ఒప్పుకోవడం ఆగిపోయింది. అందువల్ల వీటిని ప్రభుత్వం భరించ వలసి వున్నది ఆనడంలో ఏలాంటి సందేహం లేదు. అయితే చెల్లించే స్తోమతు దానికి ఉన్నదా అన్న విషయంలో తీవ్రమైన సందేహం కలదని ఆయన చెప్పారు.

ప్రభుత్వానికి రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించి కూడా గ్రాంటు నిర్ణయం విడుదల విషయంలో సమస్యతం ఉపస్థరించబడుతున్న పద్ధతి ప్రయాస, ఆందోళన కలిగిస్తున్నదని శ్రీ రాజగోపాల్ చెప్పారు విశ్వవిద్యాలయాలకు బ్లాక్ గ్రాంట్లు ఎంతెంత ఇవ్వాలో ఎదేళ్లకొకసారి ఒక నిర్ణయం నిర్ణయించే ప్రస్తుత పద్ధతి ఇటీవల సంతృప్తికరంగా పనిచేయలేదు ఉదాహరణకు 1971 లో నిర్ణయం కావలసిన బ్లాక్ గ్రాంట్లు, ఏడో ఒక కారణంవల్ల ఆ సంఘం సమావేశం కాకపోవడంవల్ల ఇంతవరకు నిర్ణయం కాలేదు. కేంద్రంలో స్వయం నిర్ణయక ప్రతిపత్తిగల విశ్వవిద్యాలయాల విరాళాల సంఘానికి వివిధ కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు మధ్యగల సంబంధంలాంటి అవిచ్ఛిన్నమైన సంబంధం ప్రభుత్వానికి విశ్వవిద్యాలయాలకు మధ్యలేదు

రాష్ట్రంలో కొన్ని ప్రముఖమైన కళాశాలను అభివృద్ధి పరచి ప్రజాస్వామిక ప్రతిపత్తికాపై ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రవేశం కల్పించాలన్నది మరో ప్రధానమన్న అని శ్రీ రాజగోపాల్ తెల్పారు. పెక్కు కళాశాలలు అనేక పరిమితులకు లోబడి, తగిన లేబరేటరీ, హాస్టల్ సదుపాయాలు లేకుండా పని చేస్తున్నందున, కొన్ని సంస్థలను ఎన్నుకుని, ప్రతిభ, సాంఘిక న్యాయం దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ప్రవేశం కల్పించడం అవసరమనీ, అందువల్లనే రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల ప్రాంతాలలోనూ రెండులేకమూడు చొప్పున స్వయం నిర్ణయక ప్రతిపత్తిగల కళాశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన వివరించారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయం తన ఆధ్వర్యంలోని రెండు కళాశాలలను—నిజాం కళాశాల, సుల్తాన్ బజార్‌లోని విశ్వ విద్యాలయ మహిళా కళాశాల — స్వయం నిర్ణయక ప్రతిపత్తి గల కళాశాలలుగా అభివృద్ధి పరచేందుకు ఇవి చరకే సర్వ తీసుకున్నదని శ్రీ రాజగోపాల్ చెప్పి ఉంచారు. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం తన ఆధ్వర్యం క్రింద ఉన్న ప్రాంతంలో అలాంటి కళాశాలను పేర్కొనేందుకు దృష్టిలో ఉంచుకొనవలసిన ప్రమాణాలను నిర్ణయించేందుకు ఒక సంఘాన్ని నియమించ నున్నది. ఈ సందర్భంలో ప్రభుత్వ ప్రైవేటు విశ్వ విద్యాలయాల భావనా పురోగతి పూర్తిగా అనుగుణంగా ఉన్నదనీ స్వయం నిర్ణాయక ప్రతిపత్తి గల రెండు లేక మూడు కళాశాలలను తన ఆధ్వర్యం క్రింద నెలకొల్పడంలో వాటినాయకత్వాన్ని స్వీకరించాలని కోరుతున్నదనీ కూడా ఆయన చెప్పారు.

స్వయం నిర్ణాయక ప్రతిపత్తి గల కళాశాలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన తొలత డా: కొఠారీ ఆధ్వర్యంలో పని చేసిన జాతీయ విద్యా సంఘం నుంచి వచ్చింది.

రాష్ట్రంలో సంస్కృత విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. అయితే సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా సంస్కృత విశ్వ విద్యాలయాలు నిర్వహించగల విశిష్టమైన పాత్ర ఏమిటో ప్రభుత్వం స్పష్టంగా తెలుసుకొన గోరుతున్నది. అందువల్లనే ప్రముఖ సంస్కృత విద్వాంసులను, ఇతర విద్యావేత్తలను సమావేశపరచి ఒక గోష్ఠిని నిర్వహించబడింది.

ఈ గోష్ఠి త్వరలో హైదరాబాద్‌లో జరుగుతుంది. "సంస్కృత విశ్వ విద్యాలయం నిర్వర్తించవలసిన ప్రతిపాదన ఈ గోష్ఠిలో చర్చ సారాంశం అవుతుంది.

సంస్కృత విశ్వ విద్యాలయం మనుగడకి లక్ష్యం, ప్రయోజనాలు, స్వరూపం, అది నిర్వహించే కోర్సులు, పరిశోధనా రంగ మొదలైన విషయాలపై ఈ గోష్ఠి తన అభిప్రాయాలను స్పష్టం చేయగలదని తాము భావిస్తున్నామని, సంస్కృత విశ్వ విద్యాలయం నిర్వర్తించవలసిన, ఈ గోష్ఠిలో వ్యక్తమైన అభిప్రాయాలే దానికి చాలా వరకు ప్రాతిపదిక కాగలవని శ్రీ రాజగోపాల్ వివరించారు.

న్యాయశాస్త్ర రంగంలో సంస్కరణలు

ఉపరాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, మే 7 : హైకోర్టుల విచారణ పరిమితికి పెద్దల ప్రత్యేక న్యాయ స్థానాలు ఉండాలని పన్నులు వగయిరా వ్యవహారాలకు సంబంధించిన కేసులను అని పరిష్కరించాలని ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ నేడు సూచించారు. కోర్టులలో కేసుల పరిష్కారంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించడానికి మరికొన్ని చర్యలను కూడా సూచించారు.

న్యాయవాద వృత్తిలో గల 47 సంవత్సరాల అనుభవంతో ఒక్క అప్పీలుకు వీలు ఉంటే బాగుంటుందన్న అభిప్రాయం నెలకొన్నదన్నారు. అప్పీళ్ల పేరిట జాప్యం జరుగరాదని అన్నారు. రిట్ పిటిషన్లకు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు.

ఈ సంస్కరణలను తాము కేవలము వ్యక్తిగత హోదాలో సూచిస్తున్నామని మౌతిలాల్ నెహ్రూ స్మారకోపన్యాసాల సందర్భంగా ప్రసంగిస్తూ ఉపరాష్ట్రపతి చెప్పారు.

కేంద్ర రాష్ట్రాల సంబంధాలను, రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారం కావాలన్న అంశాన్ని ప్రస్తావిస్తూ మన రాజ్యాంగం 25 సంవత్సరాలుగా పని చేస్తున్నదన్న విషయాన్ని మనం మరువరాదన్నారు.

కొన్ని సాంప్రదాయాలు ఏర్పాటయాయని, మరికొన్ని ఏర్పాటవుతున్నాయని చెప్పారు.

రాజ్యాంగం బాగా పని చేస్తున్నదనే అభిప్రాయములో తాము ఉన్నామన్నారు. అవి పని చేస్తున్న తీరును బట్టి సాంఘిక, ఆర్థిక న్యాయం సమకూర్చడానికి ఉద్దేశించిన కొన్ని చట్టాలను పునః పరిశీలించవలసి ఉన్నదన్నారు. అభిప్రాయాన్ని శ్రీ పాటక్ వ్యక్తపరిచారు.



రూ. 45 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కొచ్చిన్ నౌకా నిర్మాణ కేంద్రానికి ప్రధాని శ్రీమతి గాంధి ఏప్రిల్ 29 న శంకుస్థాపన చేశారు

శాస్త్రవేత్తలకు ఉద్యోగాధిక్యత

షిండే వివరణ

న్యూఢిల్లీ, మే 7: భవిష్యత్తులో శాస్త్రవేత్తల ఎంపిక, ఉద్యోగాధిక్యతల విషయంలో సీనియర్ శాస్త్రవేత్తలను సంప్రతించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న ఇక్కడ ప్రకటించారు.

మొన్నఆత్మ హత్య కావించుకొన్న ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ వినోద హెచ్—షాకు జోహార్లు అర్పించేందుకు ఏర్పాటయిన సభలో శ్రీ షిండే ప్రసంగిస్తూ యువకుడయిన ఈ భారతీయ శాస్త్రవేత్త ఆకస్మికంగా, విషాదకర పరిస్థితిలో మరణించినందుకు తానెంతో వ్యథ చెందుతున్నానన్నారు.

భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలోని సంక్షోభం గురించి సమస్యల గురించి చర్చించడానికి ఇది సమయంకాదని, అయితే సంస్థ ఉదంతం గురించి పరిశీలన జరపవలసి వున్నదని, ఈ విషయంలో భారతీయ శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సహాయపడాలని శ్రీ షిండే చెప్పారు.

రవీంద్ర జయంతి

హైదరాబాద్, మే 7 : 6 : రవీంద్రనాథ టాగూర్ జయంతి రాజకీయ బాధితుల సంఘం, సింధి కార్మిక సమితి ఆధ్వర్యాన జరిగింది. డాక్టర్ జీలానంద రాష్ట్రవాది అధ్యక్షత వహించారు. శ్రీ అన్వర్‌ఖాన్, శ్రీ దాసప్ప, శ్రీ మోహన్‌లాల్ ప్రభృతులు ప్రసంగించారు.

ఇందిరాగాంధి ఆశీస్సుల వల్లనే ఎన్నికల్లో డి.ఎం.కె కు గెలుపు

ఈ సంగతిని ఆ పార్టీ గుర్తుంచుకోవాలని కోయంబత్తూరు సభలో చవాన్ హెచ్చరిక

కోయంబత్తూరు, మే 7 : తమిళనాడులో అధికారంలో వున్న పార్టీవారు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆశీస్సులవల్లనే ఎన్నికల్లో తమ పార్టీ గెలిచిందన్న వాస్తవాన్ని విస్మరించరాదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

కాంగ్రెస్ సందేశాన్ని గ్రామగ్రామాలకు అందజేయవలసిందిగాతమిళనాడులోని కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసేతరులు కనుక కష్టించి పని చేసినట్లయితే రాష్ట్రంలో కాంగ్రెస్ చరిత్ర గతిని మార్చవచ్చునని ఆయన చెప్పారు. ఆరియుమ్ కుప్పం ఉప ఎన్నిక ఇందుకు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.

తమిళనాడు కాంగ్రెస్ ప్రాంతీయ మహాసభకు శ్రీ చవాన్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

దేశమంతా ప్రగతి పథంలో నడుస్తూ వుంటే తమిళనాడు ప్రజలు జాతీయ జీవన వాహినికి దూరంగా వుండజాలరని, కాని బయట జరుగుతున్న పరిణామాల పట్ల కళ్లు మూసుకొని కూర్చోవాలని కొంత మంది నిర్ణయించుకోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

భూసంస్కరణలను అమలు జరపడానికి గ్రామీణ, పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధించడానికి కట్టుదిట్టమయిన చర్యలను గైకొంటున్నామని ఆయన తెలిపారు. ఈ చర్యల అమలు కోసం రాజ్యాంగాన్ని సవరించామని గతంలో నష్ట పరిహారాన్ని న్యాయస్థానాలు నిర్ణయించేవని, అప్పుడు ప్రజా ప్రతినిధులే నిర్ణయిస్తారని ఆయన స్పష్టం చేశారు.

కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డి. ఎం. కె. వాయకుల ప్రసంగాలు, వ్రాతలు చూస్తుంటే వారు దేశ ఐక్యతకు కట్టుబడి వున్నారా అని సందేహం కలుగుతుందని, దేశ ఐక్యతకు కట్టుబడి వుండనివారు దేశద్రోహులనిఆన్నారు.

సోషలిస్టు చర్యల అమలులో, వ్యవసాయాధికారం పేరుతో ఏ పార్టీవారు కొన్ని శక్తులు చిక్కులు కల్పించదలచుకొన్నట్లయితే ఆ శక్తులను తుడిచి పెట్టవలసి వస్తుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోకుండా, ప్రజాసంక్షేమంకోసం పని చేయాలని, డి. ఎం. కె. ప్రభుత్వం అలా కాకుండా తన పార్టీ ప్రయోజనాలకోసం, తన వారి ప్రయోజనాలకోసం పనిచేస్తున్నదని, ఇది చాలా ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర ప్రజలలోత్రప్రముఖులనుద్దేశించి వుట్టుకు టి. ఎన్. సి. సి. అధ్యక్షుడు శ్రీ సి. సి. వీరబాహు అన్నారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆ తరువాత ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్రాలకు పరిధుల స్వయం పాలనాధికారం కావాలన్న తమిళనాడు ప్రభుత్వం కోర్కెలో అర్థం లేదన్నారు.

—:o:—

జంతు హింస నిరోధక సంఘం

ఖమ్మంలో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 6: జంతు హింస నిరోధక సంఘం సమావేశం గత సంగళవారం నాడు ఖమ్మంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి అధ్యక్షత న జరిగింది.

ఈ సమావేశానికి శ్రీ కోట పున్నయ్య (ఎమ్. పి.) శ్రీ రజబలి (ఎమ్. ఎల్. ఎ) ప్రభృతులు హాజరైనారు.

ఆమె సంఘం ఆదర్శాలను, అన్నీ వివరించారు శ్రీ మాదిరాజు రామకృష్ణారావు వివరించారు.

జంతు హింస నిరోధం పట్ల సంస్థ సభ్యులు ఆసక్తితో కృషి చేయాలని జిల్లా కలెక్టరు ఉద్బోధించారు.

సంస్థ నియమావళిని సభ్యులుఆమోదించారు.

ఐ. ఆర్. 20 రకం ధాన్యం

కృష్ణాజిల్లాలో కేంద్ర గిడ్డంగులవద్ద కొనుగోలు

విజయవాడ, మే 7 : భారత ఆహార సంస్థవారు, ఐ. ఆర్. రకం వడ్లను నిడమానూరు, గుడివాడ, బందరులలోని కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ గోడౌన్‌లవద్దను, కృష్ణా కెనాల్, తాడేపల్లిగూడెం వద్ద వున్న స్వంత గోడౌన్‌ల వద్దను నిల్వదారులనుంచి నేరుగా కొనుగోలు చేస్తారు.

ఎఫ్. సి. సి. జిల్లా మేనేజరు (విజయవాడ) నెడీ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఐ. ఆర్. 20 రకం వడ్లు నిల్వదారులు తమను కాని, పైన వివరించిన డిపోలవద్ద వున్న తమ ప్రతినిధులను కాని కలుసుకొని తగిన వివరాలు తెలుసుకొనవచ్చునని వివరించారు.) (పి. టి. ఐ.)

ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ. 7.05 మ. 12.30 సా. 7.05 ఆంగ్లంలో వార్తలు : ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

మంగళవారం మే 9

హైదరాబాద్—ఎ

405.4 మీటర్లు

విశాఖపట్నం 322.6 మీటర్లు

కడప 333.3 మీటర్లు

ఉ:—6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యసంగీతం 7.15 టి. ఎస్. రంగనాయకి 7.45 సంకీర్తనం 8.20 విజయవాడ వరకు

మ:—12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వార్తాగోష్ఠి 1.30 పనివాణి

సా:—5.30 టి. ఎస్. రంగనాయకి 6.05 ప్రాంతీయ వార్తలు 7.00 అనగ అనగ 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 లలిత సంగీతం 8.00 చిత్రగీత వరకు 8.15 చిత్రసీమ 8.30 అయిదవినాదం 8.45 నిజమాడితే నిమ్మారం 9.15 ఎస్. పినాకపాణి 10.30 జనగణమన.

హైదరాబాద్—బి

217.4 మీటర్లు

ఉ:—6.30 వందేమాతరం 7.05 లలిత సంగీతం 7.35 ఫిల్మ్‌గానే 8.10 హిందూస్థానీ సంగీతం 8.25 చిత్రసీమ 9.00 పయోలిట్

మ:—2.00 వాద్యసంగీత్ 2.20 ఫిల్మ్ గానే 2.30 స్త్రీలకు

సా:—5.30 హిందూస్థానీ సంగీతం 5.45 చిత్రసీమ 6.10 రంగుల తెర 6.40 ఫిల్మ్ గానే 7.05 కర్నాటక సంగీతం 7.50 క్రీడారంగ ఇమిక్స్ 8.05 టాగూర్‌కు అంజలి 8.25 హిందూస్థానీ సంగీతం 9.00 ఫిల్మ్ గానే 9.30 వైరంగ్ 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీటర్లు

విశాఖపట్నం 322.6 మీటర్లు

ఉ:—6.00 నుండి 9—00 వరకు

మ:—11.45 నుండి 2—30 వరకు

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రభాతగేయాలు 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.20 పయోలిట్

మ:—11.45 చిత్రతరంగిణి 12.05 జడేశులాంలలీశాస్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పనిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 పనివాణి 2.10 చిత్రతరంగిణి

సా:—5.30 పయోలిట్ 5.55 స్థానిక ప్రసారములు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కన్నులత 6.55 కబుర్లు 7.15 పంట పొలాలు 7.45 యువశ్రీ 9.15 హైదరాబాద్ వరకు 10.30 జనగణమన.

మద్రాస్—ఎ

416.7 మీటర్లు

ఉ:—5.55 వందేమాతరం 6.35 మంగళాచరణం 7.25 పాట్లిస్తై 7.45 ఎస్. వేణు ఎస్. జయ 9.04 చిత్రగీతం

మ:—12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 కల్పనం బ్రహ్మాణ్యం 12.50 పాట్లిస్తై, కల్పనం రాజన్ 1.04 స్త్రీలకు 1.30 చిత్రగీతం 2.10 వాద్యగోష్ఠి 2.30 కల్పనం బ్రహ్మాణ్య

సా:—5.00 ప్రసారములు 5.04 వి. సి. వద్ద: వీణ 6.30 టూబాల్ 111 వ జన్మదినోత్సవం 6.55 చిత్రగీతం 7.25 దాదా ఠికర్ 8.04 లగాన్ తానా పల్లవి 8.35 వాద్యబృందం 8.55 పాట్లిస్తై 9.15 పాట్లిస్తై: పి. శీల 9.30 నాటిక 10.30 హిందూస్థానీ సంగీతం 11.04 జనగణమన.

—:o:—

ఆంధ్ర బ్యాంకు సమ్మె పరిస్థితి

బాంబేలో కార్యకలాపాలు : శ్రీ కె. గోపాలరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: ఆంధ్రబ్యాంకులు పెండిన 50 మంది ఉద్యోగులను సర్వీసు నుండి తొలగించారు. వారిలో చాలమంది బ్రాంచి ఏజెంటులు (అధికారుల హోదా) బ్యాంకు ఉద్యోగుల సమ్మె కాలంలో బ్రాంచీలను తెరచి ఉండడానికి నిరాకరించినందున వీరి మీద ఏజెంటులను, 20 మంది సబ్‌మాస్టర్లను సస్పెండు చేశారు.

ఆంధ్రబ్యాంకు చైర్మన్ శ్రీ కె. గోపాలరావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విషయం తెలియజేశారు.

సమ్మె జరుగుతున్న అన్ని బ్రాంచీల నిర్వహణను ప్రయత్నాలు జరుగుతున్నాయని, సమ్మెకు వారి తీసిన వివాదం పరిష్కారం అయితేగాని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండడానికి కృషి జరుగుతున్నదని అన్నారు.

రెండు నేల మంది సహాయకులలోను మూడు వందల మంది, ఆరు వందలమంది అధికారులలో నాలుగు వందల మంది హాజరవుతున్నారని, బ్రాంచీలను విజయవంతంగా పని చేయిస్తున్నారని చెప్పారు.

—:o:—

భూముల బదలాయింపు నిషేధం ఆర్డినెన్సు

శాసన సభ్యుడు శ్రీ పులా రెడి హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 : భూముల బదలాయింపులను నిషేధిస్తూ చేసిన ఆర్డినెన్స్ పట్ల కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ పాగ పులారెడ్డి హర్షం వ్యక్తపరిచారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రభుత్వంవారి భూముల విధానంపై యోచన జరుగుతున్నది. తమ భూములకు తాము యజమానులమని భూస్వాములు అనుకుంటున్నారు. కేవలం వారు భూమిని కలిగి ఉన్నవారు లేక పట్టాదారులు మాత్రమేనని ప్రభుత్వము భావించింది. నేడు భూసంస్కరణలు దేశంలో సాంఘిక ఆర్థిక కార్యక్రమంగా రూపొందాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మన దేశం రాజాలకు, భూస్వాములకు నెలవు. పెద్ద కమతాలు ఉండడం వల్ల గైరు హాజరు భూస్వాముల వల్ల ఉత్పత్తి పడిపోయింది. జనాభా పెరుగుతున్నందున ఉత్పత్తిని పెంచక తప్పదు. వ్యత్యాసాలు తొలగించడానికి సరిసమానంగా లేని కమతాల చక్కదిద్దవలసి ఉంది. వీటికి యజమాని ప్రభుత్వం అని కూడా ఆయన పేర్కొన్నారు. భూమి ఎక్కువ ఫలసాయాన్ని ఇచ్చే రీతిలో కమతం సరిచేయాలి నిర్ణయించాలి.

అంతదూరంగా సభ్యులు గల కుటుంబానికి గ్యారంటీ నీటి సమృద్ధి వనరులుగల రెండు పంటలు పండే 18 ఎకరాల భూమిని కేంద్రప్రభుత్వము సరిగానే నూర్చింది. ఎకరానికి 15 బస్తాలు పండితే బస్తా ధాన్యం ధర 50 రూపాయలు ఉంటే పది ప్రమాణ ఎకరాలకు నెలకు రు. 850 రాబడి వస్తుంది. 18 ఎకరాలకు నెలకు రు. 1125లు రాబడి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల వ్యవసాయదారు సామాన్య జీవితం గడుపడానికి ఈ మాత్రం రాబడి చాలు.

ఈ సంస్కరణ తెలంగాణావారికి కొత్తది కాదు అని, వారు గత 20 సంవత్సరాలుగా సంస్కరణలకు అలవడిపోరని ఆయన పేర్కొన్నారు. పెక్కుమందికి ప్రయోజనకరంగా ఉన్నప్పుడు కొద్దిమందికి అసౌకర్యం కలిగించినా అసౌకర్యాలను లెక్కచేయరాదన్నారు.

—:o:—

కొండ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

—ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

ఆల్మోరా, మే 7 : దేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో కొండ ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం లభించగలదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు వాగ్దానం చేశారు.

కేసని నుంచి కారులో ఆల్మోరా వచ్చిన శ్రీమతి గాంధి ఇక్కడొక బహిరంగ సభలో మాట్లాడుతూ, ఇదివరకే అభివృద్ధి చెందిన ప్రాంతాలను ఇంకా అభివృద్ధి చేయాలని లోగడ తీసుకున్న పైఖరి ఇప్పుడు మారిందని అన్నారు.

సుమారు 30 వేల మంది ప్రజలు హాజరయిన సభలో ప్రధాని ప్రసంగిస్తూ, కొండ ప్రాంతాలలో పరిస్థితులను మెరుగు పరచడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగగలదని హామీ యిచ్చారు.

కాంగ్రెసు కార్యకర్తల సభలో కూడా శ్రీమతి గాంధి ప్రసంగించారు.

ఆర్థిక అసమానతలు నెలకొన్నంత కాలం భారత్ పటిష్టం కాజాలదని ప్రధాని బహిరంగ సభలో పేర్కొన్నారు.

దారిద్ర్య నిర్మూలన తేలిక కాదని, కాని పేదవారి శ్రేయోభివృద్ధికి తాయశక్తులా కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఎన్నప్పుడు ఇతరుల సహాయంపై ఆధారపడక తమకు తాము సహాయ పడవలసినదిగా ఇక్కడి ప్రజలను ప్రధాని ఉద్బోధించారు.

నివార యాత్రికులకు సౌకర్యాలు కల్పించడం ద్వారా ఆల్మోరా, కేసని ప్రజలు తమకు తాము తోడ్పడవచ్చునని, ఈ కొండ ప్రాంతాన్ని ఆకర్షవంతమైన పెద్ద విహార యాత్రా కేంద్రంగా రూపొందించవచ్చునని ఆమె అన్నారు.

—:o:—

జాతీయాభివృద్ధి మండలి సమావేశం

మే 30, 31 తేదీలలో

న్యూఢిల్లీ, మే 7 : జాతీయాభివృద్ధి మండలి సమావేశం మే 30, 31 తేదీలలో జరుగుతుందని ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది. అయితే సంవత్సర ప్రణాళిక తయారీ, ఎలా ఉండాలి అన్న అంశాలకు సంబంధించిన సమస్యలను సమావేశం వారు పరిశీలిస్తారు. అయితే సంవత్సర ప్రణాళిక ఎలా ఉండాలి అన్న పత్రాలు ఈ సెప్టెంబరు నాటికి తయారు కావలసి ఉంది.

టిక్కెట్టు లేని ప్రయాణికులపై దాడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 : ఏప్రిల్ 24 నుంచి 26 వరకు మిరాజ్, దాని పరిసరాలలో దక్షిణ మధ్య రైల్వే టికెట్ తనిఖీ సిబ్బంది టిక్కెట్టు లేని ప్రయాణికులపై జరిపిన దాడిలో 316 మంది టిక్కెట్టు లేని ప్రయాణికులను, లగేజి బుక్ చేయని 97 కేసులను కనుగొనడం జరిగింది. వారి నుంచి 6003 రూపాయల 50 పైసలు వసూలు చేశారు. 47 మందికి కోర్టులో శిక్షలు పడేశారు.

—:o:—

విజయవాడ కల్చరల్ క్లబ్

నూతన కార్యవర్గం

విజయవాడ, మే 7 : విజయవాడ కల్చరల్ క్లబ్ సభ్యులు నేటి ఉదయం ఇక్కడ సమావేశమై రాబోవు సంవత్సరానికి ఈ క్రిందివారిని కార్యవర్గముగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు డి. ఎం. కె. గాంధి (అధ్యక్షులు) ఎస్. వి. ఎల్. నరసింహమూర్తి, జస్టిస్ పాండురంగారావు, రామచంద్రరావు (ఉపాధ్యక్షులు), ఎస్. వెంకటరెడ్డి (ప్రధాన కార్యదర్శి), జి. భరతమోహన్, గుర్రంగోపాలం (కార్యదర్శులు), పి. నాగేశ్వరరావు (కోశాధికారి) పై. రామచంద్రరావు, జి. కృష్ణమోహన్, ఎల్. కె. సోమయాజులు, జి. మోహనరావు ఎ. బి. వి. నరసింహారావు (కార్యవర్గ సభ్యులు)

మంత్రి శ్రీ వాయుగీవాచారి

హైదరాబాద్, మే 7 : పంచాయితీరాజ్య శాఖ మంత్రి శ్రీ టి. వాయుగీవాచారి మే ఎనిమిదవ తేదీన విజయవాడకు బయలుదేరి వెడతారు. అక్కడనుండి కొండవీటి వెడతారు. మరురోజు శివగంగ పంతెనకు ప్రారంభోత్సవము జరుపుతారు. బందరు పంచాయితీ సమితి సమావేశంలో ప్రసంగిస్తారు. పెదతుమ్మిడిలో హరిజన కాలనీకి ప్రారంభోత్సవం జరుపుతారు. కైకలూరులో పంచాయితీ సమితి సమావేశంలో ప్రసంగిస్తారు. విలేజ్ లెవెల్ వర్కర్స్, గ్రామ సేవికల సంఘం కృష్ణాజిల్లా సభాగం సమావేశంలో వెంట్రప్రగడలో ప్రసంగిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు - భవనములు) శాఖ

పిలుపు నెంబరు నోటీసు నెం. 3-D-1/72 తేది 22-4-72

ఈ దిగువ పేర్కొనబడిన పనికి ఎమ్మెమ్ కాంట్రాక్టు పద్ధతులపై (రిజిస్టరింగు ఇంజినీరు, రహదారులు భవనములు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారిచే పిలువబడిన మొత్తమునకు "పి. డబ్ల్యు. డి. III అదర్ రిపుటేషన్" ఖాతాకు పైన పేర్కొనబడిన ఆయా మొత్తములకు ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారికి జమచేసి నిలవ జమచేయబడిన ధనము తమిళ నాడులు పంపుకు డి. 23—6—72 సాయంత్రము 5 గంటల లోపున చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు డి. 26—5—72 నుండి 3—6—72 వరకు శ్రీ సూపరింటెండింగు ఇంజినీరు, పి. డబ్ల్యు. డి., రహదారులు భవనములశాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారునుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగు ఇంజినీరువారు ఏ కారణమునైనను లేక నిధిమూలా నిరూపించ వచ్చునరములేకయే తమ ఇష్టమును బట్టి ఏ టెండరునైనను తిరస్కరించుటకు అధికారమును పొందియున్నార

నేడు
రాత్రి 9-30 గంటలకు
ఆల్ ఇండియా రేడియో
వివిధ భారతి పై
జెమినీవారి రేడియో ప్రోగ్రాము
'మంచి రోజులు
వచ్చాయి'
వినండి
నిర్వహించువారు :
అక్కినేని నాగేశ్వరరావు,

సంపూర్ణ ఆరోగ్యం
పొందండి



శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్నిపొందుటకు సెక్సుసైన్సు లిమ్టు, గుప్త రోగ నిపుణులు మీ సంప్రదింపండి. 22 సంవత్సరాల అనుభవం డా. రాయ్ గవర్నమెంటు రిజిస్టర్డు వీరమము, నరముల బలహీనత చికిత్స ద్వారా నరయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖమంతం చేసుకోండి. నరముల బలహీనత మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.
సంప్రదించు వేళలు : ఉ. 8.00 నుండి 1.00 వరకు సా. 4.00నుండి రా.9.30వరకు
ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితము.
రాయ్ మెడికల్ హాల్
బ్రాంచి ఆఫీసు : మొదట అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ-3. (ఫోన్: 74658)
హెడ్ ఆఫీసు : మొదట అంతస్తు, సియోన్ మేరీరోడ్, మోహరూటాకీస్‌వద్ద సికింద్రాబాద్ (ఫోన్ : 72184)

స్వయం ఉపాధి పథకాల రుణాలు

1300 మందికి రూ. 3 కోట్ల బుణాలు మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: విద్యావంతులయిన నిరుద్యోగులకు సంబంధించిన స్వయం ఉపాధి కల్పన పథకాల అర్హతనర కార్యక్రమం మూడవ దశలో ప్రవేశించింది.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖవారు లఘు పరిశ్రమల సేవా సంస్థ, ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ సహకారంతో ఈ తక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు.

స్వయం ఉపాధి పథకాల క్రింద పరిశ్రమలను, చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించదలచిన వారికి బ్యాంకులు, తదితర వాణిజ్య సంస్థలు బుణాలు మంజూరు చేయడంలో ఈ కార్యక్రమం మూడవ దశకు చేరింది.

స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంకిఆఫ్ హైదరాబాద్, సిండికేట్‌బ్యాంకి, సెంట్రల్ బ్యాంకి, ఆంధ్రబేంక్ అర్హిక సహాయ సంస్థలు 1300 మంది దరఖాస్తుదారులకు మొత్తం మూడు కోట్ల రూపాయల మేరకు బుణాలను మంజూరు చేశాయి.

మిగతా జాతీయ బ్యాంకులు కూడా త్వరలో ఈ కార్యక్రమంలో పాల్గొనగలవని ఆశిస్తున్నారు.

పరిశ్రమల శాఖ ప్రతినిధి పై విషయాలను తెలియజేస్తూ ఇంతవరకు స్టేట్ బ్యాంకిఆఫ్ ఇండియా ఎక్కువ దరఖాస్తులను పరిష్కరించినదని, ఆ తర్వాత స్థానం స్టేట్‌బ్యాంకి ఆఫ్ హైదరాబాద్‌కు దక్కుతుందని అన్నారు.

ఈ పథకాలు విజయవంతం కావడంలో జాతీయ బ్యాంకులు చాలా ప్రముఖమయిన పాత్రను నిర్వహిస్తున్నాయని, వాటి అధికారులు చాలా సహకారం అందజేస్తున్నారని ఆయన చెప్పారు.

తమ పథకాలు సాంకేతిక సంపూర్ణ చేత అమోదించబడి, బ్యాంకుల అనుమతిని మాత్రం పొందవలసివున్న జంటనుగరాలలోని ఆర్థికాత్మక పరిశ్రమలకులు మే 10వ తేదీలోగా పరిశ్రమల శాఖ అధికారులను కలుసుకోవాలని ఆయన తెలియజేశారు.

న్యూఢిల్లీ, మే 6 : అఖిలభారత చేనేత మహాసభ స్థాయి సంఘంవారు బుధవారం నాడు మహాసభ గైకొన్న నిర్ణయాలను నేడు ప్రధాని శ్రీమతి గాంధీకి తెలియజేశారు.

భారత నౌకాబలాధిపతి ఎడ్మిరల్ ఎస్. ఎమ్. నందా ఆధ్యక్షతన నౌకాదళానికి చెందిన ఉన్నతాధికారుల వార్షిక సమావేశం ఈ నెల 4వ తేదీన న్యూఢిల్లీలో ప్రారంభంఅయింది.
పటోలో (ఎడమనుంచి కుడికి) ఎడ్మిరల్ నందా, వైస్‌ఎడ్మిరల్ ఎస్.ఎస్. కోహ్లి, వైస్‌ఎడ్మిరల్ ఎస్. కృష్ణన్,
రేర్ ఎడ్మిరల్ వి. ఎ. కామత్, రేర్ ఎడ్మిరల్ ఇ.పి. కురువిలా, రేర్ ఎడ్మిరల్ ఎస్. హెచ్. శర్మ.

మంచినీటి పథకాలకు రు 3 కోట్లు గ్రాంటు

కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి: మంత్రి మాణిక్‌రావు వెల్లడి

కర్నూలు, మే 7: రాష్ట్రంలో మంచి నీటి పథకాల అమలుకై రు. 3 కోట్లు గ్రాంటుగా మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరగలదని పురపాలక శాఖ మంత్రి ఎం. మాణిక్‌రావు పేర్కొన్నారు.

తిరుపతి వెడుతూ మంత్రి నిన్న యిచ్చిన జిల్లా కలెక్టరు, యితర అధికారులతో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ కేంద్రాన్ని యీ విధంగా కోరబోతున్నందున, మంచినీటి సరఫరా పథకాలను పంపవలసిందిగా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు.

వెంటనే అమలు జరుగ వలసిన మంచి నీటి సరఫరా పథకాలు, కొండ ప్రాంతాలలో అమలు జరుపవలసిన పథకాలను గురించి కలెక్టర్లు నివేదికలు పంపవలసివున్నది.

గృహనిర్మాణ పథకం గురించి మంత్రి వివరిస్తూ ప్రభుత్వమే గృహాలను నిర్మించటం మంచిదని, లేని పక్షంలో తక్కువ ధరలకు గృహనిర్మాణానికి అవసరమైన వస్తువులను సరఫరా చేయాలని అన్నారు.

కొత్త పురపాలక సంస్థలు జూలై నుండి పని ప్రారంభించ గలవని ఆయన అన్నారు. (స్వ.వి)

—:o:—

శ్రీలంకలో భూ గరిష్ట పరిమితి

50 ఎకరాలుగా నిర్ణయం

కొలంబో, మే 7: గత ఏడాది మేనెలలో బడ్జెట్ సందర్భంలో పార్లమెంట్ ప్రకటించిన విధంగా కుటుంబానికి 50 ఎకరాలు భూ గరిష్ట పరిమితిని నిర్ణయించాలని శ్రీలంక మంత్రివర్గం నిర్ణయించింది.

మంత్రివర్గం మొన్న జరిపిన సమావేశంలో త్వరలో పార్లమెంటులో ఈ మేరకు బిల్లు ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. కుటుంబంలో 18 ఏండ్లు వయస్సు మించిన బాలురు, బాలికలను ప్రత్యేకమైన వ్యక్తులుగా భావించి ఈ పరిమితి నిర్ణయిస్తారు.

ఈ భూగరిష్ట పరిమితిని వర్తింపచేయడం వల్ల 3 లక్షల ఎకరాల అదనపు భూమి లభ్యం కాగలదని ఈ సమస్యను పరిశీలించిన మంత్రి వర్గ ఉప సంఘం భావించింది.

దీనిలో పెద్ద కొబ్బరి ఎస్టేట్ యజమాని అయిన ప్రధాని శ్రీమతి సిరిమావోకు ఈ గరిష్ట పరిమితివల్ల దెబ్బ తగులుతుంది.

—:o:—

వంశధార ప్రాజెక్టుపై రు 1 కోటి పైగా వ్యయం

ఈ సంవత్సరం కార్యక్రమంపై ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వివరణ

(పత్రికీయ విలేఖరి)

శ్రీకాకుళం, మే 7 : భూముల పరిమితి ఆర్డినెన్సును గురించి తొలిసారి బహిరంగంగా తాము శ్రీకాకుళంజిల్లాలో ప్రసంగించామని, కమతాల పరిమితి అమలు కూడా శ్రీకాకుళం నుండే ప్రారంభమవుతుందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పొందూరులో జరిగిన బహిరంగ సభలో సెలవిచ్చారు.

ధొడ్డువలస పథకంపై పరిశీలన జరుగుతున్నదని చీపురుపల్లి తాలూకాలో ఎక్కువ భూమి పాగుకు వినియోగించే పథకాన్ని మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

పొందూరు మేలిరకం ఖద్దరు ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం అందువల్ల దాని ప్రమాణాన్ని పరిరక్షించవలసిన విధి ప్రభుత్వంది ప్రజలది అని ముఖ్యమంత్రి అన్నారు. ఖాదీ కమిషన్‌తో తాము సంప్రతింపులు జరిపామని ప్రభుత్వము, ఖాదీ కమిషన్‌వారు అవసరమైన తోడ్పాటు అందజేస్తారు. పొందూరు ఖాదీ పట్టు తమకు మక్కువ ఎక్కువ అని అయితే లోగడ తాము పొందూరును చూడలేదని, అన్నారు. వ్యక్తి స్వేచ్ఛకు ఆటంకం కలిగించే వారిపై రాజకీయ చర్య అవసరమని చెప్పారు. అనేకమైన మార్పుల విషయం ఆయన సూచించారు. వాటికి ప్రభుత్వం ప్రజల మద్దతు ఉంది. సంకల్పించిన మార్పులను ఎదిరించే వారికి పరిపాలనా విభాగంలో తావు లేదన్నారు.

గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎల్ లక్ష్మణదాసు సభకు అధ్యక్షత వహించారు. పొందూరు ఖద్దరు ప్రమాణాన్ని పరిరక్షించవలసిన అవశ్యకతను ఆయన వివరించారు.

చీపురుపల్లి తాలూకాలోని ఎక్కువమేరను సాగుచేయడానికి పట్టువర్ధనం లేక మద్దువలస ఇరిగేషన్ పథకంను మంజూరు చేయాలన్నారు. ముఖ్యమంత్రి అమలు పరుస్తున్న అనేకమయిన అభ్యుదయకర చర్యలు బలహీన వర్గాల పరిస్థితి మెరుగుపరచడానికి ఆయన చేస్తున్న కృషిని సూచిస్తున్నామన్నారు.

అభ్యుదయకరచర్యల అమలుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు మంత్రి శ్రీ లక్ష్మణదాసు పొందూరు ఖద్దరు వస్త్రాలు యిచ్చి సత్కరించారు. ముఖ్యమంత్రికి, హోంమంత్రికి అటవీ శాఖ మంత్రికి, అప్పసింగ్ మంత్రికి స్థానిక కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కృష్ణారావు పొందూరు దోవతులను యిచ్చి సత్కరించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పిలిసెట్టి సూర్యం మంత్రులకు పూలమాలలు వేశారు.

మేలిరకం ఖద్దరు సమితి, తదితర సంస్థలు ముఖ్యమంత్రికి స్వాగత పత్రాలు సమర్పించాయి. శ్రీ సి. హెచ్. శ్యామలరావు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

పట్టువర్ధనం, మద్దువలస రిజర్వాయర్ పథకాల మంజూరు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి బృందంవారు ఖద్దరు భాండారును సందర్శించారు. మేలిరకం ఖద్దరుకు సంబంధించిన వివిధములయిన అంశములను చర్చించారు. పనివారికి మంచి వేతనాలు ఉండే విధంగా చూడాలని ఖద్దరు నూరువడికే శ్రీమతి అచ్చమమ్మ చెప్పారు.

పాడిపశువుల పంపిణీ

పప్పుకారు రైతుల అభివృద్ధి సంస్థవారు గుర్తించిన ఎనిమిది మంది రైతులకు పాడి పశువులను ముఖ్యమంత్రి అందజేశారు. పశువుల ఖరీదులో 25 శాతం సబ్సిడీగా పప్పుకారు రైతుల అభివృద్ధి సంస్థ యిచ్చింది అలరవిల్లి పప్పుకారు రైతులకు పశువుల దాణాను అందజేశారు. పప్పుకారు రైతులు పాలను పాలశీతల కేంద్రానికి సప్లయి చేస్తారు. వారు పాల ఖరీదులో 40 శాతం పశువుల ఖరీదు కింద సరూలు చేస్తారు. మిగిలిన 60 శాతం పాలు పోసిన వారికి చెల్లిస్తారు. గెస్టా హౌరిజన్, జీవ ప్రజల సహకార పాల సంఘంను స్టేటు బ్యాంకువారు రు. 187500 లు బుణాల మంజూరుచేశారు. పై సంఘంలో నూరుమంది హరిజనులు సభ్యులుగా ఉన్నారు. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సంపిణీ చేశారు. పశువుల ఖరీదులో 25 శాతం మొత్తంను పప్పుకారు రైతుల అభివృద్ధి సంస్థ మంజూరు చేసింది. కొర్లాం, సంపురాలం పట్నాలుగల హరిజనులకు బావులు త్రవ్వడానికి ముఖ్యమంత్రి బుణాలు పంపిణీ చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో పప్పుకారు రైతులకు సంస్థ చేస్తున్న సేవలను కలెక్టరు శ్రీ పురుషోత్తమనాయుడు, ప్రాజెక్టు అధికారి శ్రీ ఎ. గోవిందరాజులు ముఖ్యమంత్రికి వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో అనావృష్టి ప్రాంతాల సహాయ కార్యక్రమం క్రింద ప్రభుత్వం చేశారు.

పొందూరు మేలిరకం ఖద్దరు ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం అందువల్ల దాని ప్రమాణాన్ని పరిరక్షించవలసిన విధి ప్రభుత్వంది ప్రజలది అని ముఖ్యమంత్రి అన్నారు. ఖాదీ కమిషన్‌తో తాము సంప్రతింపులు జరిపామని ప్రభుత్వము, ఖాదీ కమిషన్‌వారు అవసరమైన తోడ్పాటు అందజేస్తారు. పొందూరు ఖాదీ పట్టు తమకు మక్కువ ఎక్కువ అని అయితే లోగడ తాము పొందూరును చూడలేదని, అన్నారు. వ్యక్తి స్వేచ్ఛకు ఆటంకం కలిగించే వారిపై రాజకీయ చర్య అవసరమని చెప్పారు. అనేకమైన మార్పుల విషయం ఆయన సూచించారు. వాటికి ప్రభుత్వం ప్రజల మద్దతు ఉంది. సంకల్పించిన మార్పులను ఎదిరించే వారికి పరిపాలనా విభాగంలో తావు లేదన్నారు.

గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎల్ లక్ష్మణదాసు సభకు అధ్యక్షత వహించారు. పొందూరు ఖద్దరు ప్రమాణాన్ని పరిరక్షించవలసిన అవశ్యకతను ఆయన వివరించారు.

చీపురుపల్లి తాలూకాలోని ఎక్కువమేరను సాగుచేయడానికి పట్టువర్ధనం లేక మద్దువలస ఇరిగేషన్ పథకంను మంజూరు చేయాలన్నారు. ముఖ్యమంత్రి అమలు పరుస్తున్న అనేకమయిన అభ్యుదయకర చర్యలు బలహీన వర్గాల పరిస్థితి మెరుగుపరచడానికి ఆయన చేస్తున్న కృషిని సూచిస్తున్నామన్నారు.

అభ్యుదయకరచర్యల అమలుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు మంత్రి శ్రీ లక్ష్మణదాసు పొందూరు ఖద్దరు వస్త్రాలు యిచ్చి సత్కరించారు. ముఖ్యమంత్రికి, హోంమంత్రికి అటవీ శాఖ మంత్రికి, అప్పసింగ్ మంత్రికి స్థానిక కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కృష్ణారావు పొందూరు దోవతులను యిచ్చి సత్కరించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పిలిసెట్టి సూర్యం మంత్రులకు పూలమాలలు వేశారు.

మేలిరకం ఖద్దరు సమితి, తదితర సంస్థలు ముఖ్యమంత్రికి స్వాగత పత్రాలు సమర్పించాయి. శ్రీ సి. హెచ్. శ్యామలరావు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

పట్టువర్ధనం, మద్దువలస రిజర్వాయర్ పథకాల మంజూరు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి బృందంవారు ఖద్దరు భాండారును సందర్శించారు. మేలిరకం ఖద్దరుకు సంబంధించిన వివిధములయిన అంశములను చర్చించారు. పనివారికి మంచి వేతనాలు ఉండే విధంగా చూడాలని ఖద్దరు నూరువడికే శ్రీమతి అచ్చమమ్మ చెప్పారు.

పాడిపశువుల పంపిణీ

పప్పుకారు రైతుల అభివృద్ధి సంస్థవారు గుర్తించిన ఎనిమిది మంది రైతులకు పాడి పశువులను ముఖ్యమంత్రి అందజేశారు. పశువుల ఖరీదులో 25 శాతం సబ్సిడీగా పప్పుకారు రైతుల అభివృద్ధి సంస్థ యిచ్చింది అలరవిల్లి పప్పుకారు రైతులకు పశువుల దాణాను అందజేశారు. పప్పుకారు రైతులు పాలను పాలశీతల కేంద్రానికి సప్లయి చేస్తారు. వారు పాల ఖరీదులో 40 శాతం పశువుల ఖరీదు కింద సరూలు చేస్తారు. మిగిలిన 60 శాతం పాలు పోసిన వారికి చెల్లిస్తారు. గెస్టా హరిజన్, జీవ ప్రజల సహకార పాల సంఘంను స్టేటు బ్యాంకువారు రు. 187500 లు బుణాల మంజూరుచేశారు. పై సంఘంలో నూరుమంది హరిజనులు సభ్యులుగా ఉన్నారు. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సంపిణీ చేశారు. పశువుల ఖరీదులో 25 శాతం మొత్తంను పప్పుకారు రైతుల అభివృద్ధి సంస్థ మంజూరు చేసింది. కొర్లాం, సంపురాలం పట్నాలుగల హరిజనులకు బావులు త్రవ్వడానికి ముఖ్యమంత్రి బుణాలు పంపిణీ చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో పప్పుకారు రైతులకు సంస్థ చేస్తున్న సేవలను కలెక్టరు శ్రీ పురుషోత్తమనాయుడు, ప్రాజెక్టు అధికారి శ్రీ ఎ. గోవిందరాజులు ముఖ్యమంత్రికి వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో అనావృష్టి ప్రాంతాల సహాయ కార్యక్రమం క్రింద ప్రభుత్వం రు. 27 లక్షలు ఖర్చు పెట్టిందన్నారు.

వంశధార ప్రాజెక్టు

వంశధార ప్రాజెక్టుపై గత సంవత్సరం రు. 50 లక్షలు ఖర్చు పెట్టారని ఈ సంవత్సరం కోటికన్నా రూపాయలు మంజూరు చేస్తారని కోట బొమ్మాళిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

ప్రపంచ బ్యాంకునుండిగాని మరే ఇతర వనరులనుండి సాధ్యం అయితే మరింతగా నిధుల మంజూరు చేయగలమని వాగ్దానం చేశారు.

మంచినీటి సప్లయికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 21 రిగ్గుల కొనుగోలుకు ఆర్డర్లు జారీ చేశామని,ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుతం ఆరు రిగ్గులు పనిచేస్తున్నాయి. 300 లగ్రామాలలో మంచిని నీటి బావుల త్రవ్వకానికి అని పనిచేస్తున్నాయి. తరువద్దగల విధులలో మంచినీటి పథకాల అమలు కార్యక్రమాలను సమితులు చేబూనవలాని ఆయన కోరారు. ఆ మొత్తంను త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

హోంమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షత వహించారు. వంశధార ప్రాజక్టు పనిత్వరితగతిగా జరిపించాలని ముఖ్యమంత్రి కోరుతున్నారని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు. ఈ పనివల్ల ఆయనకు ఆపక్తికలదన్నారు. వెనుకబడిన తీర ప్రాంతాల అవసరాలను పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు వివరించారు. త్రాగునీటి కరువు ఎక్కువగా ఉన్నదని, కమ్యూనికేషను సౌకర్యాలు చాల తక్కువగాలేదని ఆయన చెప్పారు.

వంశధార ప్రాజక్టు పనిత్వరితగతిని జరుపాలని, పరిశ్రమలు నెలకొల్పాలని శాసన సభ్యుడు శ్రీ కె. అప్పల నరసింహభుక్త కోరారు.

కోటబొమ్మాళి ప్రాంతం అవసరాలను సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. సత్యనారాయణ వివరించారు. ముఖ్యమంత్రితో శ్రీ బి. చంద్రశేఖరరావు స్వాగతం చెప్పారు. శ్రీ యు. వి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

గొట్ట వద్ద బరాజి నిర్మాణం

వంశధార ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం త్వరితగతిని సాగుతోందని, వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా, అభివృద్ధికి తోడ్పడుతామని చెక్కలిలో జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

వంశధార నదికి గొట్ట వద్ద బరాజి పథకాలకు పునాది నని జరుగుతున్నదని, ఎక్కువ నిధులు కేటాయించడంలో వంశధార ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యంయిస్తుందని ఆయన అన్నారు.

కళాశాల యాజమాన్య సంఘం వారు లేబరేటరీకి భవనాన్ని ఏర్పాటు చేస్తే వచ్చే జూన్ నుండి సైన్సు తరగతులు ప్రారంభించడానికి సైన్సు పరికరాలను కళాశాలకు సప్లయి చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

నౌపడావద్ద పోడలష్ ఫ్యాక్టరీ ప్రారంభించే విషయం పరిశీలిస్తామన్నారు.

చెక్కలిలో హరిజన గృహాలకానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. రు 99 వేల వ్యయంతో 55 గృహాలు నిర్మించారు. స్థానిక కళాశాలను ముఖ్యమంత్రి సందర్శించారు.

కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు ప్రిన్సిపాల్ శ్రీ రామకృష్ణారావు, డా: టి. బోగారావు ప్రభృతులతో ముఖ్యమంత్రి చర్చించారు. బొరివంక, మాణిక్యాపురంకమిటీ, రాజాపురంలతో ముఖ్యమంత్రి సమావేశం చారు.

రెండు సంవత్సరాలలో ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం సమకూరుతుందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుచెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో మంచినీటి సౌకర్యం లేని గ్రామాలు 1300 ఉన్నాయి. ప్రస్తుతం 300 గ్రామాలలో పనులు సాగు తున్నాయి. బలహీన వర్గాల వారికి ప్రయోజనం సమకూర్చే పనులకు ప్రాధాన్యం యివ్వడం జరుగు తుందన్నారు. గొబ్బిలి రెగెడ్డ పథకం చేబూనగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు. అభివృద్ధి కార్యక్రమాలలోను సంక్షేమ కార్యక్రమాలలోను ప్రజలు సహకరించాలని ముఖ్య మంత్రి అన్నారు. సహజ సంపదంతో ఉద్రేక ప్రాంతం సంపన్నమైనదిగా గౌరవిస్తున్నా చాలా మంది ప్రజలు పేదవారని ముఖ్యమంత్రి అన్నారు. కారణాలు తెలుసుకుని, బలహీన వర్గాల పరిస్థితిమెరుగు పరచడానికి మార్గం కనుగొనాలన్నారు. గిరివారిగెడ్డ, గజపాత్రిగెడ్డ పథకాల నిర్మాణాన్ని చేబూనాలని, మంచినీటి సౌకర్యం సమకూర్చాలని శ్రీ రంగబాబు ఎం. ఎల్. ఏ, బొరువంక సర్‌పంచ్ శ్రీ బి. కామేశ్వరశర్మలు కోరారు. సామంతకులాన్ని షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చాలని కోరారు.

శ్రీ బి. పట్టాబిరామయ్య, శ్రీ బి. వి. కె. జగన్నాథరావులు కవిటిలో ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. కవిటిలో యువజన కాంగ్రెసు కార్యాలయానికి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు. బోరువంకలో మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు. కవిటిలో పోలీసు స్టేషను కావాలని ప్రజలు కోరారు. తెగళ్ళకు గురికాకుండా కొబ్బరిని రక్షించాలన్నారు.

మందసా అగ్నిబాధితులు

హోంశాఖమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు, కలెక్టరు శ్రీ వి. పురుషోత్తమ నాయుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు, శాసన సభ్యుడు శ్రీ ఎం. తులసీదాసులుచెంబరాగా ముఖ్యమంత్రిమందసా వెళ్ళారు. అగ్ని ప్రమాదానికి గురయిన మూడు వందల గృహాలను చూచారు.

ఉపయోగించుకొని వనరులు శ్రీకాకుళం జిల్లాలో చాలా ఉన్నాయని, ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచు కోడానికి వనరులు బాగా వినియోగించు కోవాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇచ్ఛాపురం సభలో చెప్పారు. ఇచ్ఛాపురం తాలూకా పరిస్థితులు కరీంనగర్ తాలూకా పరిస్థితులు దాదాపు ఒకటిగానే ఉన్నాయన్నారు.

ఇచ్ఛాపురంలో ఫస్టుగ్రేడ్ కళాశాల నెలకొల్పడానికి ప్రజలు లక్ష రూపాయలు, 20 ఎకరాలు సేకరించాలని చెప్పారు. సాధ్యమైనంత త్వరలో ఇచ్ఛాపురంకు మంచినీటి సరఫరా పథకం చేబూనగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తపరచారు. హోంశాఖ మంత్రి శ్రీ నాగిరెడ్డి కృష్ణమూర్తినాయుడు అధ్యక్షత వహించారు. జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికితెచ్చారు. ఇచ్ఛాపురంలో కళాశాలను ప్రారంభించవలసిందిగా శాసన సభ్యుడు శ్రీ యు. రంగాబాబు ముఖ్యమంత్రిని కోరారు. బాహుదానది నుండి అవసరమైనన్నీటిని రైతులు పొందడం లేదన్నారు.

పంచాయితీ సమితి కళాశాల సంఘం తదితర సంస్థలవారు ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమ నాయుడు, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకర్, పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు, శాసనసభ్యులు శ్రీ ఎం. తులసీదాసు, శ్రీలోకారాధనం, సిరిహిమాన్‌ఖాన్ శ్రీ కె. అప్పలనరసింహభుక్తులు ముఖ్యమంత్రి వెంట పర్యటనలో పాల్గొన్నారు.

భూముల అన్యాక్రాంతం నిషేధం ఆర్డినెన్స్

రాష్ట్ర రైతు సంఘాధ్యక్షుడు శ్రీ ఉమామహేశ్వరరావు హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 : రాష్ట్రంలో ఒక పరిమితికి మించి వ్యవసాయ భూములను అన్యాక్రాంతం చేయడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌వల్ల ఆంధ్రప్రదేశ్ వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఉమామహేశ్వరరావు హర్షం తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు భూసంస్కరణల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. వ్యవసాయ కమతాల విషయంలో కేంద్ర భూసంస్కరణల సంఘం చేసిన సిఫార్సులను ఆమోదించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఏ భూసంస్కరణ అయినా రాష్ట్రంలోని పుట్టు చిన్న రైతుల, మధ్యతరగతి రైతుల ప్రస్తుత ఆర్థిక వ్యవస్థకు దెబ్బకలిగించేలా ఉండరాదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చైతన్య వంతమైన నాయకత్వం క్రింద ప్రభుత్వం ప్రగతి శీలకమైన భూ సంస్కరణల ద్వారా సాంఘిక, ఆర్థిక న్యాయం సాధించగలదన్న ఆశాభావం అయన వ్యక్తం చేశారు.

—:o:—

కర్నూలులో వేరుశనగపిండి నిల్వలు

వ్యాగన్‌లకోసం విజ్ఞప్తి

కర్నూలు, మే 7: వేరుశనగ పిండి విత్తనాల రవాణాకు వెన్వెంటనే 200 ల వ్యాగనులు కేటాయించాలని కర్నూలు ఆయిల్ మిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీ సముద్రాల లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు. సరకు అనేక మిల్లులో ఉండి పోయిందన్నారు. నెల రోజులుగా వ్యాగనులు లభ్యం కావడం లేదు. ఎగుమతులు కాక పోవడం వల్ల కోట్లకొద్ది రూపాయలు రకం మారడం లేదు. వెన్వెంటనే తమ సమస్యను పరిష్కరించవలసిందిగా రైల్వే అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. (స్వ.వి)

మే 31 లోగా సభ్యత్వ కార్యక్రమం పూర్తి

సీటీకాంగ్రెసు కార్యాలయాలకు ఎ. పి. సి. సి ఆదేశాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 : 1971—72 సంవత్సరానికి కాంగ్రెసులో క్రియాశీలక ప్రాథమిక సభ్యులను చేర్చుకొనటానికి మే 31వ తేదీ చివరి రోజు అనీ, దానిని యింకా పొడిగించడం జరుగదనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఒక సర్క్యులర్ జారీ చేసింది.

సభ్యత్వ పుస్తకాలు, జాబితాలు, ఫీజు వంత వరకు జూన్ మొదటి తేదీకి సిటీ కాంగ్రెసు కార్యాలయం నుండి ఎ. ఐ. సి. సి. కార్యాలయానికి అంద వలసి వుంటుంది.

కాంగ్రెసులో విరివిగా సభ్యులను చేర్చించే కార్యక్రమానికి కాంగ్రెసు వాదులు అత్యధిక ప్రాధాన్యత యివ్వవలసిందిగా నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రామదేవ్ కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు.

ఎల్లెందు టీచర్సు యూనియన్

హైదరాబాద్, మే 7 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ (ఎల్లెందు) కార్యనిర్వాహకవర్గంగా 1971—72 సంవత్సరానికి ఈ కింద వారు ఎన్నికైనారు.

శ్రీ పి. వెంకటేశ్వరరావునాయుడు (అధ్యక్షుడు) శ్రీ ఎం. సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు) శ్రీ టి. పి. అంజిక్ (కార్యదర్శి) శ్రీ ఎ. రాజేశ్వరరావు (సంయుక్త కార్యదర్శి) శ్రీ బి. జయసింగ్ (కోశాధికారి)

వివాహాది శుభకార్యములకు మీకు కావలసిన సరికొత్త రకముల ప్రింటెడ్ క్వాలిటీ పట్టుచీరలు, బెర్లిన్ షూటింగ్‌లు సర్టింగులకు.
ప్రిన్స్ షో రూంలు
నేడే దయచేయండి
లీసెట్ రోడ్, ఫోన్: 77801
విజయవాడ — 2.

లక్ష పొందుటకు
నిరీక్షిస్తున్న మాపు!



రాము ఒక పెయింటర్. ఇతడు తమిళనాడు రాఫిల్ ద్వారా ఒ